# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 04, జులై 2026 16 పేజీలు




వానల దోబూచులాట..

ఎరువుల కోసం నిరీక్షణ.. పెరిగిన పెట్టుబడులు.. చీడపీడల భయం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్నదాత ఆందోళన....

ఉమ్మడి జిల్లాలో ఐదు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు జమ..

# ఖరీఫ్‌లో రైతుకు.. కష్టాల.. మోత!



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సీజన్ ఊపందుకున్నా రైతుల ముఖాల్లో ఆనందం కనిపించడం లేదు. తొలకరి వర్షాలతో ఆశగా సాగు అంచనా ప్రారంభించిన రైతులు ప్రస్తుతం అనిశ్చిత వాతావరణ పరిస్థితులు, పెరిగిన సాగు వ్యయం, ఎరువుల కొరత, చీడపీడల ముప్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, కూలీల కొరత వంటి అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. పంట సాగు పూర్తయ్యేలోపు ఎదురవుతున్న ఇబ్బందులు రైతుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి.

2వ పేజీలో...




16వ పేజీలో...

## ఈవీఎంల భద్రతపై కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

**కొత్తగూడెం ఈవీఎం గోడౌన్ తనిఖీ.. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశం**

**కొత్తగూడెం, జూలై 3 ప్రభాతవార్త:** జిల్లాలోని ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి నెలా

# మమ్మల్ని.. ఆపేదెవడురా?



## ఆ కాంగ్రెస్ లీడర్ పేరుతో దోపిడీలు

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

అశ్వారావుపేట మండలంలో ఇసుక.,మట్టి దోపిడీ ఏ స్థాయికి చేరిందంటే..,నియంత్రించాల్సిన రెవెన్యూ మైనింగ్ శాఖలే చేతకాక చేవచచ్చి కనుగుడ్లు తేలేసి వెర్రి చూపులు చూసేంతగా. ఏ వాగునీ బతకనీయడంలేదు. చెరువులు, ప్రభుత్వ భూములు, ఏజన్సీ ప్రాంతాలు.,

16 లో..

- మట్టి.. ఇసుక..తవ్వకాల్లో అనుచరుల బరితెగింపు
- నిత్యం లక్షల టన్నుల మైనర్ మినరల్స్ అక్రమ రవాణా
- ఓ పంక్షన్‌హాల్ కి అంత సరుకు ఎక్కడిది
- వైద్యశాల భవన నిర్మాణానికీ వాగులో ఇసుక
- వందల కొద్దీ ట్రాక్టర్లతో చీకటి రవాణా
- ఆంధ్రానుంచీ దొంగచాటుగా టిప్పర్ల దిగుమతి
- స్థానిక తవ్వకాలకు చలాన్‌లంటూ రెవెన్యూ అవగాహనారాహిత్యం
- ఇది చట్టవిరుద్ధమని పాపం వాళ్ళకు తెలియదా
- భారీ యంత్రాలతో విధ్వంసం చేయరాదని ఎన్‌జిటి తీర్పులు
- ఈదుల చెర్వుని సర్వనాశనం చేసి పారేశారు
- అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తున్నది
- అదుపు తప్పిన అధికారపార్టీ పాలన
- విచ్చలవిడిగా పేట్రేగిపోతున్న కొన్ని శక్తులు
- ప్రతిఘటనకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు

# ఖరీఫ్‌లో రైతుకు కష్టాల మోత..!

## మొదటి పేజీ తరువాయి..

### వానల దోబూచులాటతో ఆందోళన..

ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన వర్షాలతో రైతులు పెద్దఎత్తున వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి, తదితర పంటల సాగు చేపట్టారు. అయితే ఆ తర్వాత వర్షాలు ఒకచోట అధికంగా, మరోచోట పూర్తిగా లేకపోవడం వల్ల పంటల ఎదుగుదలపై ప్రభావం పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో విత్తనాలు మొలకెత్తక రైతులు మళ్లీ విత్తుకోవాల్సిన పరిస్థితి ఏర్పడగా, మరికొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలతో నీరు నిలిచి పంటలు దెబ్బతింటాయేమోనన్న ఆందోళన నెలకొంది. ఈసారి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల వేతనాలు, వ్యవసాయ యంత్రాల అద్దెలు గణనీయంగా పెరిగాయి. ఎకరాకు గతంతో పోలిస్తే వేల రూపాయల అదనపు భారం పడుతోందని రైతులు చెబుతున్నారు. పెట్టుబడులు పెరుగుతున్నా దిగుబడి, గిట్టుబాటు ధరలపై ఎలాంటి హామీ లేకపోవడం వారిని కలవరపెడుతోంది.

### ఎరువుల కోసం రైతుల పరుగులు..

పంటలకు అత్యంత కీలకమైన సమయంలో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల కోసం రైతులు ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోతే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని వ్యవసాయ నిపుణులు కూడా చెబుతున్నారు. ప్రతి ఖరీఫ్ సీజన్‌లో మాదిరిగానే ఈసారి కూడా నకిలీ విత్తనాలు, నాసిరకం పురుగుమందుల విక్రయాలపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు కొనుగోలు చేసిన విత్తనాలు ఆశించిన స్థాయిలో మొలకెత్తకపోతే మొత్తం పెట్టుబడి నష్టమవుతుందని చెబుతున్నారు. నకిలీ పురుగుమందులతో చీడపీడలు అదుపులోకి రాక మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటల్లో ప్రారంభ దశలోనే చీడపీడల బెడద కనిపిస్తోందని రైతులు చెబుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో పర్యటించి సకాలంలో సలహాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. సాగునీటి కోసం బోర్లపై ఆధారపడే రైతులు విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో తక్కువ వోల్టేజ్ కారణంగా మోటార్లు సరిగా పనిచేయడం లేదని రైతులు పేర్కొంటున్నారు. విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచాలని కోరుతున్నారు. వ్యవసాయ కూలీలు అందుబాటులో లేకపోవడంతో యంత్రాల వినియోగం పెరుగుతోంది. అయితే ట్రాక్టర్లు, నాట్లు, కోత యంత్రాల అద్దెలు కూడా భారీగా పెరగడంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. చిన్న, సన్నకారు రైతులు ఈ పరిస్థితుల్లో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందేలా చూడాలని, నకిలీ వ్యవసాయ ఉత్పత్తులపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని, వ్యవసాయ విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని, చీడపీడల నియంత్రణపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. అలాగే ఖరీఫ్ సీజన్ మొత్తం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తేనే పంటలు ఆశాజనకంగా ఉంటాయని అభిప్రాయపడుతున్నారు.

> రైతు భరోసా వానాకాలం 2026 కు గాను ఐదు ఎకరాల వరకు నియోజకవర్గాల వారీగా జమ అయిన రైతు భరోసా మొత్తం వివరములు
>
> 1. ఖమ్మం 17272 మంది రైతులకు గాను 17.58 కోట్లు
> 2. సత్తుపల్లి 79,338 మంది రైతులకు గాను 74. 87 కోట్లు
> 3. పాలేరు 74,981 మంది రైతులకు గాను 68.68 కోట్లు
> 4. మధిర 83,580 మంది రైతులకు గాను 79.09 కోట్లు
> 5. వైరా 60,842 మంది రైతులకు గాను 65.10 కోట్లు
> 6. ఇల్లందు 1199 మంది రైతులకు గాను 1.02 కోట్లు
>
> మొత్తం ఖమ్మం జిల్లాలో 3,17,219 మంది రైతులకు గాను 306.34 కోట్లు జమ చేయడం జరిగినది.

### ఐదు ఎకరాల లోపు రైతుల ఖాతాల్లోకి భరోసా నిధులు....

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దశలవారీగా జమ..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా నిధుల విడుదల ప్రక్రియ కొనసాగుతోంది. దశలవారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుండటంతో చిన్న, సన్నకారు రైతుల్లో కొంత ఊరట కనిపిస్తోంది. అయితే అర్హులైన కొందరి ఖాతాల్లో ఇంకా నగదు జమ కాకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో వ్యత్యాసాలు, బ్యాంకు ఖాతాల సాంకేతిక సమస్యలు, ఆధార్ అనుసంధానంలో లోపాలు వంటి కారణాలతో కొందరికి ఆలస్యం అవుతోందని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అధికశాతం రైతులు ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన వారే. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, తదితర పంటల సాగు కోసం ప్రతి సీజన్‌లో భారీగా పెట్టుబడులు పెట్టాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విడుదల చేస్తున్న రైతు భరోసా నిధులు సాగు ఖర్చులకు కొంతమేర ఉపయోగపడతాయని రైతులు చెబుతున్నారు. కొంతమంది రైతుల పేర్లు అర్హుల జాబితాలో ఉన్నప్పటికీ బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కాలేదని చెబుతున్నారు. రెవెన్యూ రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్ వివరాలు, ఆధార్‌బ్యాంకు లింకేజీ, ఈకేవైసీ వంటి అంశాల్లో లోపాలుంటే వెంటనే సరిచేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సాగు ఖర్చులు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతు భరోసా నిధులు చిన్న, సన్నకారు రైతులకు కొంత ఊరటనిస్తున్నప్పటికీ, అర్హులైన ప్రతి రైతు ఖాతాలో సకాలంలో నిధులు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

---

# కార్పొరేషన్ అధికారుల జిమ్మిక్కులు

## నోటీసుల జారీ చేయడంలో అధికారుల నిరక్ష్యం

## ఇబ్బందులు పడుతున్న సంబంధిత బాధితులు

## ఇరువర్గాల పిర్యాదుతో ఇరకాటంలో అధికారులు

వరంగల్ క్రైం జులై 3 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిరక్ష్యం నిత్యం బయట పడుతూనే ఉన్నాయి. అధికారుల నిరక్ష్యం కారణంగా సబంధిత బాధితులకు అన్యాయం జరుగుతూనే ఉంది. క్షనికావేశంలో ఇరు వర్గాల పిర్యాదులతో వరంగల్ మున్సిపల్ అధికారులకు కొత్త కొత్త తలనొప్పులు తయారు అవుతున్నాయి. తాజాగా 33వ డివిజన్ పెరుక వాడలో ఎదురెదురు కుటుంబాలు ఒకరిపై మరొకరు మున్సిపల్ కార్పొరేషన్ గ్రీవెన్స్ లో చేసుకున్న పిర్యాదులు హాస్యాస్పదంగా మారింది. నాలావరకు గోడ నిర్మాణం చేసుకున్నారని ఒకరు రోడ్డుమీదివరకు రేకులు వేసుకున్నారని మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ పిర్యాదుల ఆధారంగా కార్పొరేషన్ అధికారులు ఇరువర్గాలకు నోటీసులు జారీ చేశారు. జారీ చేసిన నోటీసుల్లో అసలు నిరక్ష్యం ఇక్కడే దర్శనం ఇస్తుంది. జూన్ 20న నోటీసులు రెడీ చేసి జూన్ 25న పోస్ట్ చేయగా బాధితులకు జులై 3న అందినట్టు సమాచారం. వారం రోజులకు సమాధానం ఇవ్వాలని జారీ చేసిన నోటీసులు బాధితులకు అందేవరకు సుమారు రెండు వారాలు వ్యవధి కాలం పట్టినట్టు బాధితులు చెబుతున్నారు. వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఇచ్చిన నోటీసులకు ఎలా సమాధానం ఇవ్వాలని బాధితులు వాపోతున్నారు. కార్పొరేషన్ అధికారులు ఓ వర్గానికి భయడుతున్నారా లేక వంత పాడుతున్నారా అదీ కాక నిరక్ష్యం చేసారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కారణం ఏదైనా బాధితులు మాత్రం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. . కార్పొరేషన్ అధికారులు బాధ్యతగా ఇలాంటి వ్యవహారాలు చక్కదిద్దాల్సిన అవసరం ఉందని స్థానికులు కాలనీ వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



GREATER WARANGAL MUNICIPAL CORPORATION
KASHIBUGGA CIRCLE - I
NOTICE

---

# భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల అమలులో వేగం పెంచాలి

## నిర్వాసితులకు సకాలంలో ప్యాకేజీలు అందించాలి

## అధికారుల సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, నిర్వాసితులకు పునరావాస, పునర్నిర్మాణ (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీలను సకాలంలో అందించాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, జెన్కో, సింగరేణి సంస్థల భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, సింగరేణి, జెన్కో అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు. భూసేకరణకు సంబంధించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల అమలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూసేకరణ పూర్తయిన వెంటనే ఆ భూములను ఇరిగేషన్ శాఖకు అప్పగించేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, జెన్కో సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి మరియు అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

---

# ఎరువుల దుకాణంలో అక్రమాలు... అమ్మకాల నిలిపివేత...!

## రూ. 44 వేల విలువైన ఎరువుల నిల్వలు సీజ్..

కాటారం, జూలై 3, ప్రభాతవార్త

మండల పరిధిలోని రేగులగూడెం గ్రామంలో గల ఓ ప్రైవేట్ ఎరువుల దుకాణంలో జరిగిన అక్రమాలపై వ్యవసాయ శాఖ అధికారులు నిఘా పెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సదరు అవుట్‌లెట్‌పై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.

రేగులగూడెంలోని సాయికృష్ణ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ అవుట్‌లెట్ లో ఎరువుల అమ్మకాల్లో అక్రమాలు జరుగుతున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన సహాయ వ్యవసాయ సంచాలకులు మహిపాల్ రెడ్డి మరియు కాటారం మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ సంయుక్తంగా దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అక్రమాలు నిజమేనని తేలడంతో, దుకాణంలో ఉన్న సుమారు రూ. 44,000/ విలువ గల యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువుల (20:20:0:13) అమ్మకాలను అధికారులు తక్షణమే నిలిపివేశారు.

### 15 రోజుల పాటు అమ్మకాలపై నిషేధం

దుకాణానికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అవుట్‌లెట్‌లో ఎరువుల క్రయవిక్రయాలను 15

సదరు షాపులో నిల్వ ఉన్న 99 యూరియా బస్తాలను రాబోయే 48 గంటల్లోగా వేరే అవుట్‌లెట్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. కావున రైతులు ఆ యూరియా బస్తాలను ఇతర అవుట్‌లెట్ల ద్వారా బుకింగ్ చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ప్రకటనలో కోరారు.

# సైబర్ కేసులో నిందితురాలిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 15 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కేరళలోని త్రివేండ్రం పట్టణంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసు



వివరాలలోకి వెళితే....ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయమై ఆన్లైన్ లోఎనమ్ అసెట్ మేనేజ్మెంట్ పోర్టఫోలి లిమిటెడ్ కంపెనీ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 15 లక్షల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో ✓ 2లక్షల రూపాయిలు, అదేవిదంగా వివిధ రాష్ట్రాలలో 38 క్రైమ్ లింక్స్ కేసులలో సుమారు 3 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగిన అకౌంటు హోల్డర్ మరియు అడ్వకేట్ అయిన ఆర్యదాస్ శైలజ ,వయస్సు 34 సం: లు కేరళ లోని త్రివేండ్రం సిటీలో అరెస్టు చేసి ఖమ్మం కి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకొచ్చి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్సైలు నరజిత్ కుమార్ , విజయ్ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# తల్లి జ్ఞాపకార్థం మైక్ మైక్ సెట్ కంపెనీ అభినందనీయం

## జిల్లా పిఆర్టియు మాజీ అధ్యక్షుడు యలమద్ది..

*తల్లాడ జులై 3: ప్రభాతవార్త*

తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఓ కుమారుడు పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా పిఆర్టియు మాజీ అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు (వై వి) కొనియాడారు శనివారం మండల పరిధిలోని తలగారం గ్రామంలో ప్రవాస భారతీయుడైన నున్న సాత్విక్ తన తల్లి సుజాత జ్ఞాపకార్థం 15000 విలువచేసే అహుజా మైక్ సెట్ ను తెలగారం పాఠశాల హెచ్ఎం కు అందజేశారు ఈ సందర్భంగా ఎలమంచి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల కు రిటైర్డ్ ఉపాధ్యాయుడైన నున్న ప్రదీప్ కుమారుడు మైక్ బహుకరించడం ముదాహ మన్నారు పాఠశాల అవసరాల నిమిత్తం తన వంతు సహకారం కూడా ఉంటుందని ఉపాధ్యాయులు కూడా పాఠశాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని గుర్తించి అభివృద్ధికి సహకరించాలని కోరారు మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ఉంగరాల వెంకటేశ్వర్లు అద్దంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎలమద్ది జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేశారని పదవి విరమణ అనంతరం కూడా ఉపాధ్యాయుల సంక్షేమ కోసం చేస్తున్న కృషిని అభినందించారు ఈ కార్యక్రమంలో టిఆర్టి నాయకులు రాయల నరసింహారావు హెచ్ఎం వేమిరెడ్డి అచ్చిరెడ్డి సర్పంచ్ భూక్య కాళోజి ఉప సర్పంచ్ సిల్వర్ నరసింహారావు డీలర్ టూము నరసింహారావు ప్రదీప్ సహచరులు ముదిగొండ తిరుపతిరావు అను మోలు రాఘవరావు నేలపట్ల మహేష్ పాల్గొన్నారు



# ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక రవాణా పట్టుకున్న పోలీసులు

ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు లారీలతో పాటు, ఓ లారీకి ఎస్కార్ట్ వాహనంగా ఉన్న కారును వైరా పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ అక్రమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన నలుగురు వ్యక్తులను పోలీసులు మధిర కోర్టులో రిమాండ్ పంపారు. ఈ అక్రమ వ్యాపారం చేస్తున్న వారు పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకునేందుకు నిరంతరం లారీలు, ఎస్కార్ట్ వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్లు మార్చేందుకు వీరి వద్ద ఉన్న రేడియం స్టిక్కర్లు సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

*వైరా టౌన్ జూలై 3 (ప్రభాతవార్త)*

వైరా మండలం సోమవరం గ్రామం గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ పోలీస్ చెక్పోస్ట్ వద్ద ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏపీ నుండి హైదరాబాదుకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు లారీలను ఎస్కార్ట్ గా వస్తున్న కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు ఇసుక రీచ్ నుంచి హైదరాబాద్కు నిరంతరం ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. దీంతో వైరా ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సోమవరం గ్రామ సమీపంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్



హైవే ఎగ్జిట్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో కొవ్వూరు నుంచి హైదరాబాద్ కు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు లారీలను, ఎస్కార్ట్ గా ఉన్న ఒక స్విఫ్ట్ డిజైర్ కారును పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. అంతేకాకుండా పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకునేందుకు లారీలు, ఎస్కార్టా ఉన్న కారు నెంబర్లను నిరంతరం మార్చేందుకు ఉపయోగించే రేడియం స్టిక్కర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న నల్గొండ జిల్లాకు చెందిన లారీ యజమానులు, డ్రైవర్లు ఇస్లావత్ భిక్షు, ముక్కుమాల యాదయ్య, దామ సైదులు, వాంకుడోత్ లింగా నాయక్, బచ్చుబోయిన యాదయ్యలపై వైరా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో బచ్చుబోయిన యాదఇ్యస్లావత్ భిక్షు, ముక్కుమాల యాదయ్య, దామ సైదులు, వాంకుడోత్ లింగా నాయక్, బచ్చుబోయిన యాదయ్యలపై వైరా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో బచ్చుబోయిన యాదయ్య పరారీలో ఉండగా మిగిలిన నలుగురిని అరెస్టు చేసి మధిర కోర్టులో రిమాండ్ కు పంపారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు చెక్పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణా సమాచారాన్ని ప్రజలు పోలీసులకు అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ పహారాలో ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవం..

*తల్లాడ జులై 3 : ప్రభాతవార్త*

మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో రేణుకతల్లి వార్షికోత్స వం పోలీస్ పహారా నడుమ కొనసాగింది. గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ సభ్యులు . సర్పంచ్ వనిగండ్ల మాధవరావు ఉప సర్పంచ్ సాదం రమేష్ మరియు పాలకవర్గ సభ్యులైన వనిగండ్ల పద్మావతి కట్టా భద్రమ్మ పసుపులేటి రామకృష్ణ చిన్నంశెట్టి శ్రీకాంత్ మాగంటి దేవదానం . భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా . అభిషేకము మరియు ప్రత్యేక పూజలు. నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చావ నాగేశ్వరావు , చావ నరసింహారావు, మన్నేపల్లి రామారావు, సాధం రాఘవులు ,వనిగండ్ల కృష్ణమూర్తి , పిచ్చయ్య, వెంకటేశ్వరరావు. కట్టా రమాకాంత్. బుచ్చయ్య. కోల లింగయ్య, పసుపులేటి గోపాలరావు, శాఖముడి నాగేశ్వరావు,అడపాల నాగేశ్వరరావు. గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.






# గంటలోనే మిస్సింగ్ వ్యక్తిని గుర్తించిన ఏన్కూరు పోలీసులు

*ఏన్కూరు,జూలై 03, ప్రభాత వార్త :*

తప్పిపోయిన వ్యక్తిని ఫిర్యాదు అందిన గంటలోనే ఏన్కూరు పోలీసులు గుర్తించారు.మండల పరిధిలోని నూకాలం పాడు గ్రామానికి చెందిన వేల్పుల యాకూబ్..తన కుమారుడు వేల్పుల ప్రవీణ్ కుమార్ 21 సంవత్స రం..బీటెక్ చ దువుతున్న విద్యార్థి కనిపించడం లేదని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.వేల్పుల ప్రవీణ్ కుమార్ ఘట్కే సర్లోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతూ.



.శ్రీనివాస్ హాస్టల్లో ఉంటున్నాడు. వేసవి సెలవులు సందర్భంగా గత నెల 13వ తేదీన ఇంటికి రావాలని తండ్రి ఫోన్ చేయగా..రెండు రోజుల్లో వస్తానని కుమారుడు చెప్పి రాలేదు.అనంతరం ఖమ్మంలో స్నేహితుల వద్ద ఉన్నానని తెలిపాడు.ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కు టుంబ సభ్యులు బంధువులు..స్నేహితుల వద్ద గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో తన కుమారుడిని గుర్తించి తనకు అప్పగించాలని యాకుబ్ పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కల్లూరు ఏసీపీ వసుం ధర యాదవ్ ఆదేశాల మేరకు ఏన్కూరు పోలీసులు వెంటనే స్పందించి..సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గా లింపు చర్యలు చేపట్టారు.సెల్ఫోన్ సాంకేతిక విశ్లేషణ ఆధారంగా ఖమ్మం పట్టణంలో గంట వ్యవధిలోనే మిస్సి ంగ్ వ్యక్తిని సురక్షి తంగా గుర్తించి(ట్రేస్ చేసి) పోలీస్ స్టేషన్కు తీసుకు వచ్చారు.మిస్సి ంగ్ కేసులపై పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో స్పందిస్తారని..కుటుంబ సభ్యులు కనిపించకుండ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యా దు చేయాలని పోలీసులు సూచించారు.

# అదృశ్యమైన 13 ఏళ్ల బాలుడు..

## ఆచూకీ కోసం పోలీసుల గాలింపు.

*పాల్వంచ టౌన్,జూలై 3,ప్రభాత వార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లక్షీ ్మదేవిపల్లి గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలుడు కున్సోత్ మహేందర్ (తండ్రి: వీరు) అదృశ్యమైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. కుటుంబ



సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహేందర్ గురువారం (జూలై 2) సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో హెయిర్ కటింగ్ చేయించుకోవడానికి కిన్నెరసాని సెంటర్కు వెళ్తున్నానని తన తోటి విద్యార్థులకు చెప్పి ఆటో ఎక్కి వెళ్లాడు.అయితే అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు.దీంతో కుటుంబ సభ్యులు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి బాలుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.బాలుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.సురేష్కు 8712682053 లేదా 8712682054 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.కుటుంబ సభ్యులు కూడా బాలుడి గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే తెలియజేసి తమకు సహకరించాలని కోరుతున్నారు.

# నడికుడి ఉపసర్పంచ్ పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని నడికుడి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొమరం రంజిత తో పాటు పలు కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి భద్రాచలం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంవద్ద స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు భవిష్యత్తులో దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముర్రం వీరభద్రం బత్తుల శోభన్ బాబు మడకం చంద్రశేఖర్ తెల్లం రామకృష్ణ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**- గిరిజన సంక్షేమ శాఖ నుండి 9.5 ౦ కోట్ల రూపాయల నిధులు విడుదల**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది గిరిజన సంక్షేమ శాఖ నుండి 9.50 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి భద్రాచలం నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారనీ ఆమేరకు నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు అట్టి నిధులకు ప్రతిపాదనలు పంపించుటకు ఐటీడీఏ డి ఈ విజయ్ ప్రసాద్ శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపించుటకు పరిశీలించారు మండలంలోని మారుమూల గ్రామాలకు బిటి రోడ్డు నిర్మాణాలు పలు వాగులపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపనున్నారు ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మాజీ జడ్పీటీసీ అన్నే సత్యాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లంక అబ్బులు మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ మాజీ సర్పంచ్ మట్టా శివాజీ సర్పంచ్ లు పొడియం సుబ్బారావు కల్లూరి ఆదినారాయణ శ్యామల రవి వర్మ కంగాల వెంకటేష్ మండల నాయకులు మోతుకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి

**- ఎస్ఎఫ్ఐఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్**



భద్రాచలం, క్రైమ్ ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ.పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.సర్వే సందర్భంగా పలు పాఠశాలల్లో బాత్రూమ్ల నిర్వహణ సరిగా లేకపోవడం, విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందకపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత మెరుగుపరచాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. పాఠశాలల్లో పరిశుభ్రతను కాపాడుతూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పుస్తకాలు తదితర సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సాయి కిరణ్ ,సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు..

# నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఆదివారం నేత్రపర్వంగా సాగింది. అర్చక స్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నది నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్ర మాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్స వమూర్తులలో శ్రీస్వామి వారిని ఆవాహనం చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంక ల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.






# ఏరియా ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యంపై ఆందోళన

**- గాయంలో రాయి ఉన్నప్పటికీ కుట్లు వేసారంటూ ఆరోపణ**

భద్రాచలం (టౌన్), ప్రభాతవార్త :



భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా పేషంట్ చేతికి అయిన గాయంలో రాయి ఉండగానే కుట్లు వేశారంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.భద్రాచలం పట్టణానికి చెందిన మడకం నాగేష్ అనే 33 సంవత్సరాలు గల గిరిజన యువకుడు కొద్ది రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స కోసం స్థానిక ఏరియా ఆస్పత్రిలో చేరాడు. అక్కడి వైద్యులు గాయానికి కుట్లు వేసి అతన్ని ఇంటికి పంపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొన్నిరోజులు తర్వాత కుట్టువేసిన చోట తీవ్రమైన నొప్పి, వాపు రావడంతో వారు ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించగా స్కానింగ్లో గాయంలో చిన్న రాయి ఉన్నట్లు తెలిపారని బాధితుడు ఆరోపించాడు.ఆరోపణలపై ఆస్పత్రి వైద్యులను ఆశ్రయించగా సరైన వివరణ ఇవ్వలేదని, తనపై కుటుంబ సభ్యులపై వైద్యుడు దురుసుగా ప్రవర్తించాడని బాధితుడు వాపోయాడు. దింతో సమాచారం అందుకున్న మీడియా ప్రతినిధులు ఆస్పత్రికి చేరుకోవడంతో వైద్యులు బాధితుడికి మరోసారి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం ముగిసింది.ఘటనా మీద ఆస్పత్రికి వచ్చిన పలువురు రోగులు, వారి బంధువులు ప్రాణాలను కాపాడాల్సిన వైద్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని హితవు పలికారు.




# ఆదివాసి సదస్సుకు తరలిరండి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



భద్రాచలం ఐటిడిఏ లోని గిరిజన భవన్ లో ఈనెల ఆరవ తేదీన జరిగే ఆదివాసి సదస్సుకు తరలిరావాలని దుమ్ముగూడెం ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు కొమరం దామోదర్ రావు కుంజా శ్రీనివాస్ కొమరం వనీశ్వరమ్మ పిలుపునిచ్చారు జాతీయ ఆదివాసి హక్కుల సంస్కృతి సంరక్షణకై సదస్సును విజయవంతం చేయాలని వారు ఆదివాసి నాయకులకు ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో దేశం నలుమూలల నుండి అనేకమంది ఆదివాసి నాయకులు ఈ సదస్సుకు వస్తున్న తరుణంలో ఈ 6వ తేదీ ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగే సదస్సును విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం




**గుండాల, జులై 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామరతోగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలమేరకు గుండాల సీఐ తిరుపతి, ఎస్ఐ శ్రవణ్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ తిరుపతి మాట్లాడుతూ మహిళల భద్రత, పిల్లల భద్రత పై అవగాహన కల్గి ఉండాలి అని, రోడ్ భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు. ఆన్లైన్ మోసాలు,సైబర్ నేరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరం గా ఉండి భవిష్యత్ ని ఉజ్వలం గా తీర్చి దిద్దుకోవాలన్నారు. అనుమానితుల పట్ల అప్రమత్తం గా ఉండి సమాచారాన్ని పోలీస్ లకు అందించాలి అన్నారు. ప్రజల సమస్యలు తెలుసు కొని వాటిని పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బ్యాగులు,గొడుగులు పంపిణీ చేశారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో దామరతోగు సర్పంచ్ కల్తీ కృష్ణారావు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు...



**సత్తుపల్లి జూన్ 3 ప్రభాతవార్త:** మండలపరిధిలోనిపాకలగూడెం గ్రామపంచాయతీ లోని సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాకల గూడెం లో శుక్రవారం కేక్ కటింగ్ చేసి గ్రామంలో పలువురికి స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధారావతు సునీత కృష్ణ, వైస్ సర్పంచ్ చిన్నంశెట్టి మాధవరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటుపల్లి కృష్ణ గ్రామం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జేవీఆర్ఓసి లో ఎస్మార్ట్ క్రేన్ ప్రారంభించిన జిఎం...



**సత్తుపల్లి జూలై 3 ప్రభాతవార్త:** సత్తుపల్లి సింగరేణి ఏరియాలో లోని జేవిఆర్ఓసిలో రూ 22 లక్షల 69 వేల రూపాయలతో కొనుగోలు చేసిన 12 టన్స్ సామర్థ్యం గల ఎస్మార్ట్ క్రేన్ లైట్ మోటార్ వెహికల్ సెక్షన్ లో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్విఆర్ ప్రహ్లాద్ , ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్ , ఏరియా ఇంజనీర్ కె సోమశేఖర్ రావు, ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాసరావు, ఎస్ఓఎం బి రాజేశ్వరరావు, మేనేజర్ (ఆపరేషన్స్ ), జి కళ్యాణ్ రామ్ , సేఫ్టీ ఆఫీసర్, యస్ గోవింద్ ఎస్ ఈ(ఈ అండ్ ఎం)ముక్కా శ్రీను, డివైస్ ఇ ( ఈ ఏం) పి గోపి, కాలరీ ఇంజనీర్ జగదీక్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటియుసి శ్రీ ఎస్ సుధాకర్ , వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియుసి బి కోటేశ్వరరావుసంక్షేమ అధికార్లు దార కావ్య, కె శ్రీనివాస్, పాల్గొన్నారు.

## తోపుదు బండి సాధిక్ అలీ జ్ఞాపకార్థం...

**– శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలకు 15 డ్యూయల్ డెస్క్‌ల విరాళం**



**కల్లూరు, జూలై 3, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన తోపుదు బండి ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వర్గీయ సాధిక్ అలీ 63వ జయంతిని పురస్కరించుకుని, ఆయన సతీమణి ఉషా కల్లూరు పట్టణంలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల వినియోగార్థం 15 డ్యూయల్ డెస్క్‌లను బహూమానంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. రత్న మాధురి అధ్యక్షతన జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి పి. పద్మ మాట్లాడుతూ, సాధిక్ అలీ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తుదిశ్వాస వరకు నిరంతరం కృషి చేశారని, ముఖ్యంగా బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి అందించిన సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. కల్లూరు ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ మాట్లాడుతూ, సాధిక్ అలీ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన సతీమణి ఉషా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు కూడా సాధిక్ అలీ సేవా భావాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని ఆకాంక్షి ంచారు. పురపాలక సంఘ చైర్మన్ డి. మోహన్ మాట్లాడుతూ, సాధిక్ అలీ తో తనకు ఉన్న స్నేహబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు. ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ, కరోనా కాలం నుంచి సాధిక్ అలీ కల్లూరు మండలంలోని పేద విద్యార్థులకు ఆర్థిక, నైతిక పరంగా అండగా నిలిచి వారికి భరోసా కల్పించారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉషా మాట్లాడుతూ, సాధిక్ అలీ నాణ్యమైన విద్య ప్రతి విద్యార్థికి అందాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేశారని తెలిపారు. మండలంలోని పాఠశాలలను సందర్శిస్తూ వాటి అవసరాలను గుర్తించి సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుండేవారని చెప్పారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల సంక్షేమం కోసం తాను కూడా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ఇప్పటికే పెనుబల్లి మండలంలోని రామచంద్రరావుబంజర గ్రామ పాఠశాలకు, అలాగే ఎంఎస్సీ కల్లూరు పాఠశాలకు కూడా తన వంతు సహాయం అందించినట్లు పేర్కొన్నారు.సాధిక్ అలీ 63వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పురపాలక సంఘ పెద్దలు, శాంతినగర్ పెద్దలు కలిసి ఉషా దాతృత్వాన్ని ప్రశంసిస్తూ ఆమెను సన్మానించారు. పాఠశాలకు వుడెన్ ర్యాక్ అందించిన కంటిపూడి మేరమ్మ ని కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా వీరయ్య, మాజీ ఎంపీటీసీ కొండూరు కిరణ్, మాజీ వార్డు సభ్యుడు కొత్తపల్లి వెంకట్, కల్లూరు మండల యుటీఎఫ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె. విజయ్ కుమార్, గుర్రాల సత్యానందం, కె.వి., కల్లూరు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉస్మాన్, సహోపాధ్యాయు లు గుర్రాల సుధీర్ కుమార్, కిషోర్ దత్త, తేళ్లూరి భాస్కరరావు, ఖమ్మంపాటి బాబూరావు, గద్దల సమాధానం, ఖమ్మంపాటి జయమ్మ, కంటిపూడి మేరమ్మ, కోలేటి సంతోషం, రావూరి కుమారి, ఖమ్మంపాటి మైసయ్య, ఉపాధ్యాయులు అమర్లపూడి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా పీకేఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**- డిప్యూటీ సీఎం భట్టికి ఎంపీ బాలరాం నాయక్, ఎమ్మెల్యే పాయంలు వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ డీప్ సైడ్ ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని సింగరేణి సంస్థకే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో వారు డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ గని కేటాయింపులో సింగరేణి, జెన్కో మధ్య పోటీ నెలకొందని, సుమారు 181 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్న ఈ గనిని సింగరేణికి కేటాయించకపోతే మణుగూరు ప్రాంత ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని, వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతారని వారు వివరించారు. దీనిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ మణుగూరు ప్రాంత ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ఓటర్ల జాబితా సవరణపై బిఎల్ఓ లకు శిక్షణ

**- ఐటీడీఏ పీఓ బి రాహుల్**



**ఆళ్లపల్లి జూలై 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఈఆర్ ఓ శుక్రవారం రైతు వేదికలో బి ఎల్ ఓ లు సూపర్వైజర్లను ఓటర్ జాబితా సవరణలోఎన్యుమిరేషన్ ఫారాలు పూర్తి చేయడంలో వారికి ఉన్న అవగాహన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు బి ఎల్ ఓ లు సూపర్వైజర్లకు శిక్షణలో భాగంగా భారతఎన్నికల సంఘం ఓటర్ల జాబితా పారి దర్శకత కోసం ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో ఓటర్ల జాబితా సంబంధించిన ఎన్యుమిరేషన్ ఫారాలు పూర్తి చేయడంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఫారంలో పూర్తిచేసే వివరాలు 2002 సంవత్సరంలో ఓటు ఉన్న వారి కోసం ఒక బాక్స్ లోను 2002 లో ఓటు లేని వారి కోసం ఫారంలో రెండో బాక్స్ ఉంటుందని ఈ రెండు అంశాలలో ఒక దానిని మీరు పరిస్థితిని ఆధారంగా నిర్ణయించుకొని ఎన్యుమరేషన్ ఫారంలో నింపాలని వారన్నారు. కానీ ప్రజలకు ఆ ఫారాలు నింపటం వారికి అర్థం కానీ పరిస్థితి ఉందని కనుక ఓటర్లకు అవగాహన కల్పించి బిఎల్ ఓలు తప్పనిసరిగా పూర్తిస్థాయి వివరాలు తెలుసుకొని తప్పులు లేకుండా నమోదు చేయాలని వారన్నారు. ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చేర్పించాలని ఒకవేళ ఓటరు ప్రస్తుతం నివాసం ఉన్న 2002 లో ఓటర్ జాబితాలో ఓటు లేకపోతే బంధువులలో ఉన్న వారి వివరాలను ఫారం లో ఉన్న బాక్స్ లో నింపాలని మూడో భాగంలో ఓటర్ ప్రస్తుత వివరాలతో నింపాలని అభ్యర్థి యొక్క పుట్టిన తేదీ ఆధార్ కార్డు నెంబరు మొబైల్ నెంబర్ సంరక్షుడి పేరు సంరక్షుడు ఓటరు గుర్తింపు కార్డు నెంబరు తల్లి పేరు తల్లి ఓటరు గుర్తింపు కార్డు నెంబరు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. ఓటరుకు వివాహం అయితే వారి భాగస్వామ్యం పేరు ఆమె ఓటర్ గుర్తింపు నెంబరు పొందుపరచాలని వివాహం అవ్వకపోతే ఖాళీగా వదిలివేయాలని ఓటర్లు యొక్క ఓట్లు గల్లంతు కాకుండా ఉండాలంటే ఓటర్లు సరైన పత్రాలు ఆధార్ కార్డు జనన ధ్రువీకరణ పత్రం పాన్ కార్డు పదో తరగతి సర్టిఫికెట్ శ్వాసత నివాసం ధ్రువీకరణ పత్రం అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం ఎస్సీ, ఎస్టీ ఓబీసీలకు ధృవీకరణ పత్రం ఇంటి అద్దె రసీదు లేదా కరెంటు బిల్లు వంటి పత్రాలను సిద్ధంగా ఉంచుకొని బి ఎల్ ఓ లకు చూపించాలని భవిష్యత్తులో ఓటర్ కార్డులో పేరు గల్లంతు కాకుండా ఉంటుందని ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూడటం ద్వారా ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా మన ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి గన్యానాయక్ , తహసిల్దార్ ఉమారాణి, సంగీత, శ్రీనివాస్ రెడ్డి ఎలక్షన్ డ్యూటీలు సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి మండలంలో గాలివాన బీభత్సం





**లక్ష్మీదేవిపల్లి, జూలై 3 ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ గాలివాన ప్రజలను భయాందోళనకు గురిచేసింది. పలుచోట్ల చెట్లు విరిగిపడగా, రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.రేగళ్లకు వెళ్లే ప్రధాన రహదారిపై ఓ కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు దెబ్బతినగా, ప్రాణనష్టం జరిగినట్టు సమాచారం లేదు. ప్రమాదం కారణంగా కొంతసేపు ఆ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అదే సమయంలో లక్ష్మీదేవిపల్లిలోని మార్కెట్ యార్డ్ ప్రధాన ద్వారం ఎదుట భారీ చెట్టు గాలివానకు విరిగి రోడ్డుపై పడింది. దీంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న అధికారులు, సిబ్బంది చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. గాలివానతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల సమయంలో అవసరం లేకుంటే బయటకు రావద్దని అధికారులు సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల కుదింపును ఉపసంహరించాలి

## - రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపు




కొత్తగూడెం టౌన్, జూలై 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల క్లస్టర్ పాఠశాలలుగా కుదించే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలకు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరి భవన్‌లో శనివారం బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వరక అజిత్, బ్రహ్మ వీరభద్రం, మంద నాగకృష్ణ, దుర్గం ప్రణయ్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టడంతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలను నిలిపివేయాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.7 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు హర్షవర్ధన్, సాగర్, నవీన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్‌కుమార్, దిలీప్‌కుమార్, విద్యాసాగర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం రైతులకు వరం: కొత్వాల శ్రీనివాసరావు



పాల్వంచ టౌన్, జూలై 3,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం రైతులకు ఎంతో మేలు చేస్తోందని,ఇది రైతాంగానికి వరంగా నిలిచిందని పాల్వంచ సహకార సంఘం అధ్యక్షుడు,డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సహకార సంఘాల ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ సేవలను వివరించారు.ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీపై రుణాలు,సబ్సిడీ ధరలకు విత్తనాలు, ఎమ్మార్పీ ధరలకు ఎరువుల పంపిణీ, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్,రైతు రుణమాఫీ వంటి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు.రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకుంటూ సహకార వారోత్సవాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎ.లక్ష్మీ హరిత,సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,డైరెక్టర్లు బుడగం రామ్మోహన్ రావు,కనగాల నారాయణరావు,సామ జనార్దన్ రెడ్డి, జరబన సీతారాం బాబు,యర్రంశెట్టి మధుసూదన్ రావు,భూక్యా కిషన్, సొసైటీ సీఈఓ జీ.లక్ష్మీనారాయణతో పాటు లక్ష్మి,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

## - కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె.అహ్మద్




పాల్వంచ టౌన్,జూలై 3,ప్రభాతవార్త: ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె. అహ్మద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం పాల్వంచ పట్టణంలోని 7వ డివిజన్,6వ డివిజన్,మార్కెట్ ఏరియా,అంబేద్కర్ సెంటర్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి, ఎన్యూమరేషన్ ఫారాల భర్తీతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణలో అనుసరించాల్సిన విధివిధానాలను వివరించారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్న అహ్మద్, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదై ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు.ఓటరు వివరాల ధృవీకరణ,కుటుంబ వివరాల అనుసంధానం,ముసాయిదా ఓటరు జాబితా పరిశీలన,క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు వంటి అంశాలపై ప్రజలకు సమగ్ర సమాచారం అందించారు.కుటుంబంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదైందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.ఓటరు వివరాల్లో ఏవైనా పొరపాట్లు లేదా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిదిద్దుకోవాలని,నిర్దేశిత గడువులోగా అవసరమైన దరఖాస్తులు సమర్పించాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని,ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు నమోదు కీలకమని ఎస్.జె.కె.అహ్మద్ పిలుపునిచ్చారు.

# అధికారుల రిలే నిరాహార దీక్షలు కొనసాగింపు

## - 5వ రోజుకు చేరిన ఆందోళన..

## - వెంటనే పీఆర్పీ బకాయిలు చెల్లించాలని డిమాండ్



రుద్రంపూర్, జూలై 3 ప్రభాతవార్త: సింగరేణి అధికారులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం ఐదో రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఉదయం 8.30 గంటల నుంచి 9.00 గంటల వరకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట అధికారులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. దీక్షా శిబిరాన్ని కొత్తగూడెం కార్పొరేట్ ఎస్టేట్ జనరల్ మేనేజర్, సీఎంఓఏఐ అధ్యక్షులు లక్ష్మీ ప్రతి గౌడ్ సందర్శించి అధికారుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు. పీఆర్పీ బకాయిలను ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని యాజమాన్యాన్ని కోరారు. ఐదో రోజు రిలే నిరాహార దీక్షల్లో కె. శేషాద్రి, మేనేజర్ (ఐటీ), జీఎం కార్యాలయం, ఐ. అనిల్ కుమార్, ఎస్వో, వీకే సీయం, టి. అనిల్, డిప్యూటీ ఎస్ఈ, ఏరియా వర్క్‌షాప్, వి. అభిలాష్, ఏఎస్వో, ఎస్ పీసీ విభాగం, వకీల్, డబ్ల్యూఏ, పీవీకే-5 ఇంక్లైన్, రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... తమకు రావాల్సిన పీఆర్పీ బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించి అధికారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.




# హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీపై హెచ్‌పిసీఎల్ అధికారుల ఆకస్మిక తనిఖీ



పాల్వంచ టౌన్, జూలై 3,ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని నవభారత్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీని హెచ్‌పిసీఎల్ విజయవాడ డిప్యూటీ జనరల్ మేనేజర్లు కోమర శ్రీనివాసు,రాహుల్ సింగ్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో ఖమ్మం ఏరియా సేల్స్ మేనేజర్ పవన్ నరేష్ కూడా పాల్గొన్నారు.తనిఖీ సందర్భంగా వినియోగదారులకు అందిస్తున్న సేవలు,కార్యాలయ పరిపాలనా విధానాలు,రికార్డుల నిర్వహణ,స్టాక్ రిజిస్టర్లు,గ్యాస్ సిలిండర్ల నిల్వలు, గ్యాస్ బుకింగ్ విధానం,సకాలంలో సిలిండర్ల సరఫరా,డెలివరీ వ్యవస్థ,వినియోగదారుల భద్రతా ప్రమాణాల అమలును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.సంబంధిత అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పాత గ్యాస్ పైపులను సురక్షితమైన పైపులతో మార్చే ప్రక్రియ,భద్రతా అవగాహన కార్యక్రమాలు,ఈకేవైసీ నమోదు పురోగతి, హెచ్‌పిసీఎల్ మార్గదర్శకాల అమలును సమీక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన,పారదర్శకమైన సేవలు అందించడంతో పాటు భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.తనిఖీ అనంతరం మాట్లాడిన డిప్యూటీ జనరల్ మేనేజర్లు కోమర శ్రీనివాసు,రాహుల్ సింగ్,పాల్వంచ నవభారత్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీలో కార్యకలాపాలు నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహిస్తున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు.రికార్డుల నిర్వహణ,స్టాక్ నిర్వహణ,వినియోగదారులకు సేవలు, భద్రతా ప్రమాణాల అమలు,ఈ కేవైసీ ప్రక్రియ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో మెరుగైన సేవలు అందించాలని స్థానిక హెచ్‌పి గ్యాస్ ఆఫీస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణకు సూచించారు.ఈ సందర్భంగా ఏజెన్సీ నిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తున్న మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణతో పాటు సిబ్బంది రజిత,నరేష్,ప్రకాష్, రాజాబాపులను అధికారులు అభినందించారు.వినియోగదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన సేవలు కొనసాగించాలని సూచించారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో హరితోదయ కార్యక్రమం

పాల్వంచ టౌన్,జూలై 3,ప్రభాత వార్త: పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్‌లో శుక్రవారం హరితోదయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు నిర్వహించడంతో పాటు విద్యార్థులతో మొక్కలు నాటించి,పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ్య మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.కార్యక్రమంలో సీఇన్‌చార్జ్ నాగబాబు,ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక,ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్ శిరీషతో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ విధుశేఖర భారతి స్వామి వారి చే మహా కుంభాభిషేకం

ఎర్రుపాలెం, జులై 3, ప్రభాతవార్త:



శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు జీర్ణోదరణ, ధ్వజ ప్రతిష్ట సహిత మహా కుంభాభిషేకం కార్యక్రమములో భాగంగా ఈరోజు ఉదయం 0700 ని"లకు ..ప్రాత:కాల అర్చనలు, చతుర్వేద పారాయణలు అనంతరం ఉదయం 0930 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మరియు స్వామి వారి ఆలయం విమాన గోపురంకు శ్రీ శృంగేరి శరద పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ భారతి తీర్థ స్వామి వారి కరకమల సజాతువులు శ్రీ



శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారిచే మహా కుంభాభిషేకము మరియు సంప్రోక్షణ కార్యక్రమము విశేషముగా నిర్వహించటం జరిగినది... అనంతరం భక్తులకు అనుగ్రహ భాషనములు ఇవ్వడం జరిగినది. వచ్చిన భక్తులకు శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవ కమిటీ వారు..అన్నదాన ..కార్యక్రమంలో సుమారు 6000 వేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి, ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవ శర్మ, గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వకుళ మాత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వరరావు గ్రామస్తులు భక్తులతో పాటుగా ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఉద్యోగి తిప్పర్తి శివ ఆధ్వర్యంలో.. ప్రపంచ ప్లాస్టిక్ నివారణ దినోత్సవ ర్యాలీ

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 3:




ప్రభుత్వ ఉద్యోగి తిప్పర్తి శివ ఆధ్వర్యంలో ప్రపంచ ప్లాస్టిక్ నివారణ దినోత్సవ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో వినూత్న రీతిలో నిర్వహించారు. ఆయన కొన్నేళ్లుగా ప్లాస్టిక్ నివారణ అంశాన్ని కేవలం ఒక నినాదంగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి మండల కేంద్రంలో అవగాహనా ర్యాలీ నిర్వహించడం గమనార్హం. ఒక చేతిలో మైక్ పట్టుకుని ప్లాస్టిక్ వల్ల పొంచి ఉన్న ముప్పును వివరిస్తూ, మరో చేతిలో ప్లకార్డులు చేతబూని ఆయన చేసిన ప్రసంగం స్థానికులను ఎంతగానో ఆలోచింపజేసింది. ఈ ర్యాలీలో ప్రజలకు కరపత్రాలను పంచుతూ, ప్లాస్టిక్ అనర్థాలపై చైతన్యాన్ని కలిగించారు. అంతేగాక ర్యాలీలో తిప్పర్తి శివ స్వయంగా ప్లాస్టిక్ వ్యతిరేక నినాదాలు రాసి ఉన్న దుస్తులను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్లాస్టిక్ కవర్ వద్దు - బట్ట సంచి ముద్దు, ప్లాస్టిక్ నివారణ మహాయజ్ఞాన్ని జయప్రదం చేద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ కుటుంబ సభ్యులు ప్రదర్శించిన ప్లకార్డులలోని నినాదాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్లాస్టిక్ వినియోగాన్ని తక్షణమే తగ్గించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## జూలూరుపాడులో ఘనంగా వన మహోత్సవం

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 3:



మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామ పంచాయతీలో వన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాపకొల్లు ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా అధికారులు, గ్రామస్తులు కలిసి పలు రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో తాళ్లూరి రవి హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, హరిత వాతావరణ విస్తరణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి సంపదను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రహదారుల వెంట మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని బతికించే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనం పెరిగితేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామారావు, ఈసీ సైదులు, టీఏ నాగమణి, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- 17 నాటికి ఓటర్ల వివరాల ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలి**

**- ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజ**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 3:




ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్, వైరా నియోజక వర్గ ఎన్నికల అధికారి శ్రీజ బీఎల్‌ఓలను ఆదేశించారు. మండల పరిధిలోని వినోబానగర్, కరివారిగూడెం గ్రామాలను శుక్రవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. 71, 74 పోలింగ్ కేంద్రాల పరిధిలో చేపడుతున్న సర్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటి వరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలను అడిగితెలుసుకున్నారు. ఓటర్లకు సంబంధించిన వివరాలన్నింటిని సమగ్రంగా సేకరించాలని సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌ఓతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటి వరకు బూత్ల వారీగా ఫారాల పంపిణీ, ఆన్లైన్ చేసిన వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటర్లకు పంపిణీ చేసిన సర్ పత్రాలను తిరిగి సేకరించి ఈ నెల 17వ తేదీ నాటికి ఫారాలలోని ఓటర్ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా తప్పులు లేకుండా గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. 17,18 వ తేదీలలో రెండు రోజులపాటు రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఏ లతో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో లేనివారు, చనిపోయినవారితో పాటు, షిఫ్ట్ చేసిన ఓటర్ల వివరాలను తెలియజేసి జాబితాలను పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించాలని తెలిపారు. సర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైతే వాలంటీర్లను నియమించుకోవచ్చని, వారికి రూ 3000లు నగదును కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఏపీఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 30 కుర్చీలు వితరణ

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 3:

మండల పరిధిలోని కాకర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి, హైదరాబాద్ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ బత్తుల నరసింహారావు 30 ప్లాస్టిక్ కుర్చీలను వితరణ చేశారు. గ్రామస్తుడు మిర్యాల రమేష్ ప్రత్యేక చొరవ, సహకారంతో దాత అందజేసిన కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి సమాజంలోని దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. దాత నరసింహారావు, సహకరించిన రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రూప్లా, వాలంటీర్ అనూష, అంగన్‌వాడీ టీచర్ నాగమణి పాల్గొన్నారు.




## పీవీకే5 అండర్‌గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ల సమస్యలపై ఎండీ రజాక్‌తో చర్చ

రుద్రంపూర్, జులై 3 ప్రభాతవార్త:



పీవీకే5 గనిలో అండర్‌గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ల సమస్యలపై సింగరేణి ఎండీ రజాక్ కార్మికులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని సర్ఫేస్ ఖాళీలను ముందుగా పీవీకేలో పనిచేస్తున్న అండర్‌గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్లతోనే భర్తీ చేసిన అనంతరం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లకు అవకాశం కల్పించాలని కార్మికులు ప్రధాన డిమాండ్‌ను వినిపించారు. ఈ అంశంపై కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో పలుమార్లు యాజమాన్యానికి వినతిపత్రాలు అందజేసినప్పటికీ, యాజమాన్యం సీనియారిటీ జాబితాను విడుదల చేయడంపై కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పీవీకే5లో ఎండీ రజాక్ కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్మికుల కోరిక మేరకు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను ఇప్పటికే తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం మరోసారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జనక్ ప్రసాద్‌లతో చర్చించి న్యాయం జరిగేలా కృషి చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ చిలకల రాజయ్య, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పోషం శ్రీనివాస్, సకినాల సమ్మయ్య, గోల్కొండ నవీన్, జల్లి కిరణ్, లగ్గాల అజయ్, ఎం.ఏ. సవీర్, వై. శంకర్, ఎం. బాలు, వల్లల సాంబమూర్తి, కొమ్ము సాంబయ్యతో పాటు అధిక సంఖ్యలో జనరల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలో సర్పంచ్ పేరుకే...... పెత్తనం మాజీ సర్పంచ్‌దే?

**- ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు,అక్రమ ఇసుక డంపింగ్ ఆరోపణలు**

**- బాధితుల ఆవేదన-అధికారులు జోక్యం చేసుకోవాలని గ్రామస్తుల డిమాండ్**



పాల్వంచ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని ఓ గ్రామపంచాయతీలో అధికారికంగా సర్పంచ్ పదవిలో కుమార్తె ఉన్నప్పటికీ,పంచాయతీ వ్యవహారాలన్నీ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలోనే సాగుతున్నాయంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.చెత్త సేకరణ నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,ఇసుక డంపింగ్ వరకు అన్ని అంశాల్లో మాజీ సర్పంచ్ జోక్యం కొనసాగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.గ్రామస్తులు తెలిపిన వివరణ ప్రకారం,గతంలో సర్పంచ్‌గా పనిచేసిన ఆయన,ఈసారి తన కూతురే సర్పంచ్‌గా గెలిపించినప్పటికీ,పంచాయతీ పరిపాలనను తానే నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.గ్రామంలో ఏ పని చేయాలన్నా ఆయన అనుమతి తప్పనిసరి పరిస్థితి నెలకొన్నట్లు చెబుతున్నారు.

**- అక్రమ ఇసుక డంపింగ్ ఆరోపణలు:**

గ్రామపంచాయతీ పరిధిలోని వాగు పరివాహక ప్రాంతంలో అనుమతులు లేకుండానే ఇసుక డంపింగ్ జరుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అధికార పార్టీ అండతో ఈ వ్యవహారాలు కొనసాగుతున్నాయని,దీనిపై ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు....?**

ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో మాజీ సర్పంచ్ స్వయంగా కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తూ,లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ బాధ్యతలు చేపట్టారని ఆరోపణలు ఉన్నాయి.దాదాపు 20 నుంచి 25 ఇళ్ల నిర్మాణంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని బాధితులు ఆరోపిస్తున్నారు.బాధితుల వాదన ప్రకారం,ఇళ్ల లోపలి భాగంలో ప్లాస్టరింగ్ చేయకుండా,బయట మాత్రమే ప్లాస్టరింగ్ చేసి నాసిరకం పనులు చేశారని చెబుతున్నారు. ప్రస్తుతం తమకు నష్టం వచ్చిందనే కారణంతో స్లాబ్ బిల్లులు తమకే ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- సర్పంచ్,కార్యదర్శి వ్యాఖ్యలు:**

గ్రామపంచాయతీలో ఇసుక డంపింగ్ చేసుకోవడానికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని,ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా,తాను విధుల్లో చేరి నెల రోజులే అయ్యిందని,ఇసుక డంపింగ్ అంశంపై తనకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.అలాగే,పై అధికారులు గతంలో ఇసుకను సీజ్ చేశారని మాత్రమే తెలుసునని,తాను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని పేర్కొన్నారు.దీంతో గ్రామపంచాయతీలో అసలు పరిపాలన ఎవరి చేతిలో ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**- అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్:**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు, అవకతవకలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.అలాగే, నాసిరకం నిర్మాణాలపై సాంకేతిక పరిశీలన నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ప్రవల్లిక విద్యకు అండగా నిలిచిన టూ టౌన్ పోలీసులు

**- మూడు సంవత్సరాల హాస్టల్ ఫీజుకు అందజేత**

రుద్రంపూర్, జూలై 3 (ప్రభాతవార్త):



కుటుంబ పెద్ద ఇనగంటి నాగరాజు ఇటీవల మృతి చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు మానవత్వాన్ని చాటుతూ అండగా నిలిచారు. నాగరాజు చెల్లెలు ఇనగంటి ప్రవళిక విద్యాభ్యాసం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలనే ఉద్దేశంతో ఆమెకు మూడు సంవత్సరాల హాస్టల్ ఫీజుకు అవసరమైన నగదు సహాయాన్ని కొత్తగూడెం టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జీవన్ రాజు, కానిస్టేబుల్ భాస్కర్ కూడా పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న కుటుంబానికి పోలీసులు అందించిన ఈ ఆర్థిక సహాయం స్థానికుల ప్రశంసలు అందుకుంది. ప్రవళిక తన చదువును విజయవంతంగా పూర్తి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పోలీసులు ఆకాంక్షి ంచారు. పోలీసుల ఈ సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## మాజీ కౌన్సిలర్ మసూద్ మృతికి తీవ్ర ద్విగ్భ్రాంతి వ్యక్తం చేసిన నయీమ్ ఖురేషి

కొత్తగూడెం టౌన్, జూలై 3 (ప్రభాతవార్త): 54 డివిజన్ 22 వ వార్డ్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు మసూద్ భాయ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించిన వార్త తెలిసి తీవ్ర ద్విగ్భ్రాంతి గురయ్యానని నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే వ్యక్తిగా మసూద్ భాయ్‌కు మంచి గుర్తింపు ఉందని ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసినా వెంటనే స్పందించి సహాయం చేసే గుణం ప్రజలతో కలిసిమెలిసి ఉండే వాడని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలిసి వారి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



# జాతి ఐక్యతే లక్ష్యం..

**- బంజారా భవన్ నిర్మాణానికి కృషి**

**- బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మేయర్, మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం**



కొత్తగూడెం, జూలై 3 (ప్రభాతవార్త):



బంజారా జాతి ఐక్యతతోనే హక్కులు సాధించుకోవచ్చని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొత్తగూడెం క్లబ్‌లో నూతన మేయర్ మూడ్ గణేష్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ లాల్‌సింగ్, వైస్ చైర్మన్ భూక్య జనార్ధన్‌తో పాటు డైరెక్టర్లకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ... విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో బంజారాల ప్రాతినిధ్యం పెరగాలంటే సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మేయర్ మూడ్ గణేష్ నాయక్ మాట్లాడుతూ... కొత్తగూడెంలో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ లాల్‌సింగ్ రైతులకు మెరుగైన సేవలు అందించి మార్కెట్ కమిటీని బలోపేతం చేస్తామని తెలిపారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ బంజారాల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపునివ్వగా, జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ బంజారాల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షి ంచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా బంజారా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్‌గా బానోత్ వీరు నాయక్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్, జేఏసీ కార్యదర్శులు ధరావత్ కన్నీరామ్, అజ్మీరా శంకర్, గుగులోత్ శంకర్, ట్రెజరర్ బానోత్ రమేష్, టీఎస్‌టీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సపావట్ బాలకృష్ణ, భూక్య బాబులాల్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాళోత్ శివ, బంజారా పూజారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ గణేష్, మహిళా నాయకురాళ్లు భూక్య రుక్మిణి, భట్టు మంజుల, ఘంసీ, యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాళోత్ రాజా, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జర్పుల బాలు, పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ప్రసాద్, సేవాలాల్ సేన నాయకులు భట్టు హుస్సేన్, ధరావత్ కృష్ణ, చుంచుపల్లి సర్పంచ్ భూక్య వీరన్న, మాజీ సర్పంచ్ రాంచంద్రు, జేఏసీ కోకన్వీనర్లు జాటోత్ భరత్, లావుడ్య హన్మంతు, భూక్య శివ, ధరావత్ రవి, మురళి, సింగరేణి, ఉద్యోగ, ఉపాధ్యాయ, గిరిజన సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే

**- సెయింట్ థామస్ దినోత్సవం**

కొత్తగూడెం టౌన్, జూలై 3 (ప్రభాతవార్త):

భారతదేశంలో క్రైస్తవ విశ్వాసానికి పునాది వేసిన యేసుక్రీస్తు ప్రభువు శిష్యుడు అపోస్తలుడు సెయింట్ థామస్ జ్ఞాపకార్థంఇండియన్ క్రిస్టియన్ డే సెయింట్ థామస్ దినోత్సవాన్ని కొత్తగూడెం మండలం గొల్లగూడెంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపోస్తలుడు తోమా క్రీ.శ. 52లో భారతదేశానికివచ్చి సువార్తను ప్రకటించి, క్రీ.శ. 72లో హతసాక్షి గా మరణించి భారత క్రైస్తవ విశ్వాసానికి బలమైన పునాది వేశారని వక్తలు కొనియాడారు. నేటి భారత క్రైస్తవులు ఆయన చేసిన త్యాగం, సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సువార్త ప్రచారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో పలువురు సంఘ పెద్దలు, పాస్టర్లు పాల్గొని అపోస్తలుడు తోమా జీవితం, ఆయన విశ్వాసం, సువార్త సేవ గురించి ప్రసంగించారు. కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమై, స్తుతి ఆరాధన, దేవుని వాక్యందేశం, అపోస్తలుడు తోమా సేవలపై ప్రత్యేక సందేశం, సమిష్టిప్రార్థనతో ముగిసింది. భారతదేశంలో శాంతి, ఐక్యత, క్రైస్తవసమాజ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ లో అనుభవం కలిగి 60 సంవత్సరాలుదాటిన పెద్దలైన దైవజనులను ఫెలోషిప్ తరఫున శాలువాతోపూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూపీఎఫ్ అధ్యక్షులు సీహెచ్. శామ్యూల్, ఉపాధ్యక్షులు పాస్టర్ విజయ్ కుమార్, కార్యదర్శి పాస్టర్ నాని



మోజెస్, అలాగే కమిటీ సభ్యులు, పాస్టర్లు, విశ్వాసులు, క్రైస్తవ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి

**- ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.రామారావు**



**ఖమ్మం వైద్య విభాగం,జులై3(ప్రభాతవార్త):** జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని వైద్య సంస్థల్లో సేవల నిర్వహణను నిరంతరం పర్యవేక్షి స్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు తెలిపారు.శుక్రవారం నగరంలోని వీడియోస్ కాలనీలో ఉన్న వేగ హోమియోకేర్ క్లినిక్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం, పోలియెటివ్ కేర్ సెంటర్, డయాబెటిక్ సెంటర్, మరియు రేడియోలోజీ డిపార్ట్మెంట్లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు,రోగుల నమోదు వివరాలు, చికిత్స విధానం,రికార్డుల నిర్వహణ,మౌలిక సదుపాయాలు, అవసరమైన మందులు,పరికరాల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.రోగులకు వేచి ఉండే సమయాన్ని తగ్గిస్తూ సకాలంలో,నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రోగికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను పూర్తిస్థాయిలో అందించడంతో పాటు,పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని,సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు ఆదేశించారు.

# అరుణోదయ నాగన్న మరణం విప్లవోద్యమానికి నష్టం

**- ఎన్నో ఉద్యమాలకు నాగన్న పాట స్ఫూర్తి**

**- మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కా.రంగారావు**



**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త జూలై 03 :**

అరుణోదయ సాం స్కృతిక సమాఖ్య వ్యవస్థాపక నాయకులు, సుదీర్ఘకాలం విప్లవోద్యమంలో కలాన్ని గళాన్ని విప్పి విప్లవోద్యమాన్ని ముందుకు నడిపించిన పాటల పెద్దన్న అరుణోదయ నాగన్ని అనారోగ్యం తో మృతి చెందడం బాధాకరం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు.శుక్రవారం ఖమ్మం లోని మాస్ లైన్ కాత్యాలయం లో నాగన్న మృత దేహానికి పూల మాలలు వేసి రాష్ట్ర కమిటీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగన్న నీతిగా,నిబద్ధతతో తన జీవితాన్ని రంగరించాడని ప్రజల కోసం పాట ప్రజల పాటను కొంటెత్తి ఆలపించిన ప్రజా గాయకుడు నాగన్నకు జోహార్లని అన్నారు . అనారోగ్యం నుండి కోలుకున్నారని, తిరిగి తన గళాన్ని వినిపిస్తారని భావించామన్నారు . ఇంతలో అన్న మరణించడం బాధాకరమన్నారు . సిపిఐ ఎంఎల్ మాస్లైన్ పార్టీ సంస్కృతిక సమైఖ్య "అరుణోదయ" ను ఇంటి పేరుగా పిలువబడిన నాగన్న పాటలలో, నాటికలలో,సాం స్కృతిక రంగంతో మమేకం అయిన గొప్ప కళాకారుడన్నారు .అతని మరణం కళారంగానికి, ప్రజా కళలకు తీవ్ర నష్టమన్నారు .నాగన్నకు జోహార్లు , అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామన్నారు . ప్రజా సంస్కృతి ప్రజాకళాలను విప్లవో ద్యమాలకు ముందుకు నడిపించిన మహా నాయకుడు అని ఆయన కొరియాడారు. కామ్రేడ్ నాగన్న ఎమర్జెన్సీ కాలంలో నిర్బంధాన్ని ఎదుర్కొని ప్రజా కళారూపాలను ప్రజలలోకి తీర్చబడిన ప్రజా కళాకారుడని ఆయన అన్నారు. ఎమర్జెన్సీ కాలంలో తన సహచరుడైన శ్రీపాద శ్రీహరి బూటకపు ఎన్కౌంటర్లో బలై నాడని, ఆస్ఫూర్తితో నాగన్న విప్లవద్యములోకి అడిగి పెట్టినాడని ఆయన అన్నారు. విప్లవద్యమంలో అనేక ప్రజా పోరాటాలు కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళల పోరాటాలలో స్ఫూర్తితో అనేక పాటలు రచించినాడని, పాడినాడని, గొప్ప ప్రజా గాయకుడు అని ఆయన కొనియాడారు. సారా వ్యతిరేక ఉద్యమంలో కళారూపాలను సృష్టించి వీధి నాటకాలు ప్రదర్శించినాడని పాటలు రచించి పాడారని ఆయన అన్నారు. అమరవీరుల మీద అనేక పాటలు రచించి పాడి ప్రజలలో స్ఫూర్తిని నింపినాడ ని ఆయన అన్నారు. రామ నర్సయ్య బుర్రకథ ను కానూరి వెంకటేశ్వరరావు అరుణోదయ రామారావు తో కలిసి వందలాది ప్రదర్శనలు ఇచ్చాడని ఆయన తెలిపారు. అన్న అమరుడు రా మన రామ నరసయ్య, ఉయ్యాలో జంపాల పాటలను పాడుతూ ప్రజలలో ఆదరణ పొందినాడని ఆయన తెలిపారు. అరుణోదయ నాగన్నకు మరోసారి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. నాగన్నకు నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, సీవై పుల్లయ్య, ఆవుల అశోక్, జి రామయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బందెల వెంకయ్య,ఆర్ శివలింగం, జిల్లా నాయకులు, శిరోమణి ఝాన్సీ, నాగేశ్వరరావు, కిమిడి హనుమంతరావుతోపాటు, డివిజన్లో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతిలోనే..

**- శ్రీ రక్ష హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు**

**- సామాజిక సేవలో డా. జి.వి. సేవలకు ప్రశంసలు**



**ఖమ్మం వైద్య విభాగం,జూలై 3(ప్రభాతవార్త):**

మన ఆరోగ్యం మన చేతిలోనే శ్రీ రక్ష హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జి. వి ) తెలిపారు. శుక్రవారం బ్యాంక్ కాలనీలోని శ్రీ సాయి బాలాజీ అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అపార్ట్మెంట్ అధ్యక్షులు శ్రీ మురళి అధ్యక్షతన ఆరోగ్య అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీరక్ష హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (డా. జి.వి.) ముఖ్య అతిథిగా హాజరై అపార్ట్మెంట్ నివాసులకు ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కల్పించారు.సదస్సులో మాట్లాడిన డా. జి.వి. వివిధ కులవృత్తులు నిర్వహించే కార్మికులకు ఎదురయ్యే వృత్తి సంబంధిత ఆరోగ్య సమస్యలు, వాటి నివారణ మార్గాలు, ముందస్తు జాగ్రత్తలు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య మరియు పర్యావరణ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఇటీవల ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ (శ్ఝ్ఝ్ఝ్ఝ) కలుపు మందు వల్ల కలిగే ప్రమాదాలు, దాని వినియోగం కారణంగా రైతులు మరియు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను వివరించి, ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో సముచితమని పేర్కొన్నారు. అనేక వ్యాధులను ముందస్తు జాగ్రత్తలు, జీవనశైలి మార్పులు మరియు సమయానుకూల వైద్య పరీక్షల ద్వారా నివారించవచ్చని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అపార్ట్మెంట్లోని పెద్దలను, సభ్యులను డా. జి.వి. శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులు డా. జి.వి. అందిస్తున్న నిరంతర వైద్య సేవలు, సామాజిక సేవా కార్యక్రమాలను అభినందిస్తూ తమ ప్రశంసలు తెలియజేశారు.ముఖ్యంగా కులవృత్తులు నిర్వహించే కార్మికులను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలనే డా. జి.వి. ఆలోచన సమాజానికి ఎంతో ఉపయోగకరమైనదని, ఆ లక్ష్య సాధనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు ప్రకటించారు.అపార్ట్మెంట్ సభ్యులు మాట్లాడుతూ, "జి.వి. అంటే జీవం పోసే వైద్యుడు... జీవి అంటే సమాజానికి అంకితమైన సామాజిక సేవకుడు" అంటూ ఆయన సేవలను కొనియాడారు. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న డా. గోంగూర వెంకటేశ్వర్లు గారి సేవలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమం అపార్ట్మెంట్ వాసుల్లో ఆరోగ్యంపై బాధ్యతను పెంపొందించడమే కాకుండా, సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేసిన విజయవంతమైన కార్యక్రమంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసరావు, డి. నరసింహారావు, డా. ఏలూరు రాజేశ్వరరావు, పోటు రామారావు, కోటేశ్వరరావు, దుద్దుకూరు రమేష్, పోటు శివ, వసంతరావు, లక్ష్మణ్‌రావు తదితర అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.




# రియల్ ఎస్టేట్ అక్రమాలపై రెరా కన్నెర్ర

**- 38.63 లక్షల రూపాయల జరిమానా**

**- విలేకరుల సమావేశంలో ఆర్.టి.ఐ కార్యకర్త రాము వెల్లడి**

**ఖమ్మం జూలై 3, ప్రభాతవార్త:**



ప్రజల సొంత ఇంటి కలను ఆసరా చేసుకుని,అక్రమాలకు పాల్పడుతున్న రియల్ఎస్టేట్ వెంచర్లపై అధికారులు కొరడా ఝులిపించారని, ఖమ్మం ప్రజలను మోసం చేస్తూ, తెలంగాణ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘనకు పాల్పడిన ఇండో ఖతార్ యాజమాన్యానికి రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) భారీ జరిమానా విధించిందని ఆర్.టి.ఐ కార్యకర్త ఎన్ .రాము తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ధర్మస్థలి, క్షేత్ర 1, క్షేత్ర 2, ధరణీ, ప్రణామం వంటి రియల్ ఎస్టేట్ వెంచర్లు రెరా నిబంధనలను పాటించలేదని, తను ఆర్టిఐ ద్వారా ఫిర్యాదు చేయగా వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ యాజమాన్యం తప్పుడు విధానాలు అవలంబించడంతో రేర సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. ఇండో ఖతార్ మోసపూరితంగా వ్యవహరించడంతో యాజమాన్యానికి 38.63 లక్షల రూపాయల అపరాధ రుసుం విధించి నెల రోజుల్లోగా చెల్లించాలని రెరా ఆదేశాలు జారీ చేసినట్లు రాము తెలిపారు.రెరా అనుమతులు పొందకుండా మార్కెటింగ్ చేయడం... మోసపూరిత ప్రకటనలు... అక్రమ అమ్మకాలు చేయడం పట్ల రేరా అభ్యంతరం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా చరిత్రలో ఒక రియల్ ఎస్టేట్ యాజమాన్యానికి ఇంత భారీ మొత్తంలో అపరాధ రుసుం వేయడం ఇదే ప్రథమం అన్నారు. యాజమాన్య అక్రమాలపై గతంలో రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆర్టీఐ సభ్యులు ఎన్ .రాము పేర్కొన్నారు. కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామ పరిధిలో . కాలువ ఆక్రమణకు గురి అయిందని రెవిన్యూ అధికారులు నిర్ధారించినా... స్వాధీనం చేసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రెవిన్యూ యంత్రాంగం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అక్రమాలను నిరోధించాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా మలేరియా అధికారిగా కె.వెంకటేశ్వర్లు

**ఖమ్మం వైద్య విభాగం, జులై 3(ప్రభాతవార్త):**



ఖమ్మం జిల్లా మలేరియా అధికారిగా కె. వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.కె. వెంకటేశ్వర్లు గతంలో ఖమ్మం పట్టణ మలేరియా పథకంలో సీనియర్ కీటక శాస్త్ర నిపుణుడిగా విధులు నిర్వహించారు. అంతకుముందు హనుమకొండ జిల్లాలో జపనీస్ మెదడు వాపు,వాహక వ్యాధుల నియంత్రణ విభాగంలో సీనియర్ కీటక శాస్త్ర నిపుణుడిగా(సీనియర్ అంటేమొలజిస్ట్) సేవలందించారు. అలాగే హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో జీవశాస్త్ర నిపుణుడిగా (బయాలజిస్టు)పనిచేసి ప్రజారోగ్య రంగంలో విశేష అనుభవాన్ని సంపాదించారు. అనంతరం ఖమ్మంలో సీనియర్ ఎంటమాలజిస్టుగా సేవలందిస్తూ, నేడు జిల్లా మలేరియా అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు గారు శ్రీ కె. వెంకటేశ్వర్లును అభినందించి, జిల్లాలో మలేరియా, డెంగ్యూ తదితర దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ జిల్లాను వ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.

## యూరియా నిల్వలను పరిశీలించిన కలెక్టర్ అంకిత్

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండల పర్యటనలో భాగంగా బొమ్మనపల్లి గొల్లపల్లి వ్యవసాయ సహకార సంఘం రైతులకు యూరియా సరఫరా నిల్వలు ఎరువుల యాప్ పనితీరు గురించి రైతులకు అడిగి తెలుసుకున్నారు రైతులు యూరియా బుకింగ్ చేయడం కష్టతరంగా ఉందని తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కలెక్టర్ గారిని వివరించారు రైతులు బుకింగ్ ఐడి ను ఫెర్టిలైజర్ యాప్ లో ఎంటర్ చేయడం వంటి పరిశీలించారు ప్రతిరోజు స్టాక్ ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల



వ్యవసాయ అధికారి అన్నపూర్ణ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- ఆటోనగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కనకయ్య హామీ
- సభ్యులందరికీ రూ.4 లక్షల బీమా..
- ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక

**ఇల్లందు, జూలై 3, ప్రభాతవార్త:**



ఇల్లందు ఆటోనగర్ ఆల్ మోటర్ వర్క్స్ ఇండియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మెకానిక్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మార్వో, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కోటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం ఆటోనగర్‌లో



నెలకొన్న సమస్యలపై ప్రతినిధులు ఎమ్మార్వో, మున్సిపల్ చైర్మన్‌తో చర్చించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆటోనగర్ సభ్యులందరికీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా రూ.4 లక్షల బీమా సదుపాయం కల్పించారు. అనంతరం ఆటోనగర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో గౌరవాధ్యక్షుడిగా కోరం కనకయ్య, అధ్యక్షుడిగా కొండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గొల్లమందల మల్లేష్, ట్రెజరర్‌గా పోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎం.ఏ. సలీం, ఈ. నాగేశ్వరరావు, యాకు, జాయింట్ సెక్రటరీలుగా ఎం. విజయ్, షేక్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులుగా ఎం.ఏ. షఫీ, ఎండి అజీమ్, గౌరవ సలహాదారులుగా ఏ. సుందరరావు, ఎండి రఫీ, ప్రచార కార్యదర్శులుగా ఎస్.కే. రఫీ, పి. రమేష్, జి. కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మహేందర్, నయన్, జాఫర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ సభ్యులు, మెకానిక్‌లు, ప్రజాప్రతినిధులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంపై ఎమ్మెల్యే అలర్ట్

- అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి
- సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలి
- ఎమ్మెల్యే కోరం కనకయ్య
- ఫాగింగ్, చెరువులు, విద్యుత్, రహదారులపై ప్రత్యేక దృష్టి

**ఇల్లందు, జూలై 3,ప్రభాతవార్త:**

వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణ నుంచి చెరువుల భద్రత, విద్యుత్ సరఫరా, రహదారుల మరమ్మతుల వరకు ప్రతి శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లందు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించిన వర్షాకాల సన్నద్ధత సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల పరిధిలో చేపడుతున్న ముందస్తు చర్యలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### - అంటువ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా "డ్రై డే-ఫ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించాలని, గ్రామాలు, కాలనీల్లో క్రమం తప్పకుండా



ఫాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, వైద్య, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు.

### - రైతులకు ప్రత్యామ్నాయ పంటల సూచన

ప్రస్తుతం వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులు పత్తి, మొక్కజొన్న పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ శాఖ రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని పేర్కొన్నారు.

### - చెరువులు, రహదారులు, విద్యుత్‌పై ప్రత్యేక నిఘా

భారీ వర్షాల సమయంలో చెరువుల కట్టలు దెబ్బతినకుండా ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని, ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల కారణంగా కల్వర్టులు, మోరీలు దెబ్బతింటే వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు పంచాయతీరాజ్ శాఖ సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే విద్యుత్ అంతరాయం తలెత్తకుండా అవసరమైన సామగ్రి, సిబ్బందిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భనోత్ రాంబాబు, ఎమ్మార్వో ఖాసీం, ఎంపీడీవో ధన్ సింగ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై తిరుపతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా తిరుపతి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఎస్సై తిరుపతి మాట్లాడుతూ శాంతిభద్రతల విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మానవత్వానికి చిరునామ.. సాజన్ ట్రస్ట్

- ప్రమాద బాధిత తండ్రీ, కొడుకులకు అండ
- ఘోర రోడ్డు ప్రమాదంలో అన్నీ కోల్పోయిన కుటుంబానికి చేయూత
- సాత్వీక్‌కు వీల్‌చైర్.. సురేష్‌కు ట్రై సైకిల్ అందజేత
- దివ్యాంగుల సంక్షేమ శాఖ సహకారంతో సకాలంలో సేవ

**ఇల్లందు అర్బన్, జూలై 3, ప్రభాతవార్త :**



మానవత్వమే మహోన్నతమైన సేవ అని మరోసారి నిరూపించింది సాజన్ దివ్యాంగులు, వృద్ధుల మానవ సేవ ట్రస్ట్. ఘోర రోడ్డు ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోయి, శాశ్వత వికలాంగులుగా మారిన తండ్రీకొడుకుల దీనస్థితిని తెలుసుకున్న ట్రస్ట్ వెంటనే స్పందించి వారికి అవసరమైన సహాయాన్ని అందించింది. ఇల్లెందు మండలం కొల్లాపురం గ్రామానికి చెందిన పాయం సురేష్ కుటుంబం ఈ ఏడాది ఫిబ్రవరి 25న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర విషాదాన్ని చవిచూసింది. ఈ ప్రమాదంలో సురేష్ భార్య ధనలక్ష్మి ్మ, కుమార్తె జయశ్రీ అక్కడికక్కడే మృతి చెందారు. సురేష్ ఒక కాలును కోల్పోగా, కుమారుడు సాత్విక్ రెండు కాళ్లు కోల్పోయి వీల్‌చైర్‌కే పరిమితమయ్యాడు. చదువులో ఆసక్తి ఉన్న సాత్విక్ జీవితం ఒక్కసారిగా మారిపోయింది. ఈ కుటుంబం పరిస్థితిని హ్యూమానిటీ హెల్పర్స్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేయడంతో స్పందించిన సాజన్ దివ్యాంగులు, వృద్ధుల మానవ సేవ ట్రస్ట్ వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. ట్రస్ట్ వద్ద సేవా కార్యక్రమాల కోసం వినియోగిస్తున్న వీల్‌చైర్‌ను సాత్విక్‌కు అందజేసి అతనికి అండగా నిలిచింది. అదేవిధంగా సురేష్‌కు ట్రై సైకిల్ అవసరమని గుర్తించిన ట్రస్ట్ నిర్వాహకులు కొత్తగూడెం దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణలత లెవిన్‌ను కలిసి కుటుంబ పరిస్థితిని వివరించారు. ఆమె మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారి వరప్రసాద్‌కు ఆదేశాలు ఇవ్వడంతో సురేష్‌కు ట్రై సైకిల్ అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకుడు మహమ్మద్ ముజాహిద్, ఆయన సతీమణి ఆరోగ్యం సహకరించకపోయినా సేవాభావంతో పాల్గొన్నారు. ట్రస్ట్ కార్యదర్శి వల్లేపు రాజు, బొర్రా అన్వేష్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, దివ్యాంగులు, నిరుపేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. తమ పరిసరాల్లో ఇలాంటి కుటుంబాలు ఉంటే సాజన్ ట్రస్ట్ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కుటుంబానికి సకాలంలో సహాయం అందించడంలో సహకరించిన దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణలత లెవిన్, అధికారి వరప్రసాద్‌కు, అలాగే ఈ విషయం తమ దృష్టికి తీసుకువచ్చిన హ్యూమానిటీ హెల్పర్స్ చారిటబుల్ ట్రస్ట్, ఇంజినీర్ మిదిదొడ్డి తిరుపతికి సాజన్ ట్రస్ట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## నేడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, జూలై 03, ప్రభాతవార్త :**

జూలై 4న ఉదయం 9 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవ అక్రమ రవాణా ను నిర్మూలించటం అందరి బాధ్యత

**ఏపీఎం వెంకటరామారావు, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ట్రైనింగ్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్**

*కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

మానవ అక్రమ రవాణను నిర్మూలించ టం అందరి బాధ్యత అని ఏపీఎం వెం కటరా మారావు, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ అంబర్ సింగ్ అన్నారు.కామేపల్లి సెర్ప్ కార్యాలయంలో శుక్రవారం అజంతా మండల సమైక్య స భ్యులకు, వివోఏ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించా రు.మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరూ భాగస్వామ్యం అయి నప్పుడే దానిని సమూలంగా నివారించ వచ్చు అని అన్నారు.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, డిఆర్డిఏ, అజంతా మండల సమా ఖ్య సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు ప్రసంగించడం జరిగింది.గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ పేదరిక నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తుం దని,చైతన్యం, సంక్షేమ అభివృద్ధి సామా జిక రుగ్మతలకు అవగాహన కల్పిస్తూ మా నవ అక్రమ రవాణా అనేది నేడు దేశంలో ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా వి స్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవి తాలను నాశనం చేస్తున్న నేరపూరితమై న చర్య అన్నారు.పేద మధ్య తరగతి అ మ్మాయిలు, మహిళలు ఎక్కువగా గురి అవుతున్నారని సమాజంలో ప్రజలతో, విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమ నించి వారికి అవగాహన కల్పించాలని కోరారు.ముఖ్యంగా పాఠశాలలో తల్లిదం డ్రులతో నిర్వహించిన సమావేశంలో వారి కి అవగాహనా కల్పించాలని సూచించా రు.సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగం గా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబ ట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వా రా వచ్చే నష్టాలను తెలియజేయాలని అన్నారు.సమాజంలో ఉన్న చాలా సమ స్యలకు ఆర్థిక కారణాల తో పాటు, సామా జిక కారణాలు దోహదం చేస్తాయి అన్నా రు.మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయ మాటలు, ఉద్యోగం,సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారని ఈ నేప థ్యంలో జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనా కలిగి ఉండి, అప్ర మతం చేయడం ద్వారా దాన్ని నిర్మూ లించవ చ్చునన్నారు.చట్టాల పైన అవగా హన పెంచుకోవాలి అని అన్నారు.మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షి ంచు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయి లు, మహిళ లు దాని బారిన పడుతున్నారని, ము ఖ్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వెళ్లి వ్యభిచార గృహ లలో అమ్మబడుతున్నారని తెలి పారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 33 వేల మంది అమ్మాయిలను, మహిళ లను కాపాడడం జరిగిందని ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సం ఖ్యలో ఉన్నారని అన్నారు.సైబర్ ట్రాఫికిం గ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయిందని,విద్యార్థులు అనవసరం అయినా యాప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికిం గ్ కి గురి అవుతున్నారని తెలిపారు.జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న సెర్ప్ సిబ్బంది ఆయా విషయాలపై అవగాహన పొంది ఇతరులకు అవగాహ న కల్పించాలని సూచించారు.ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా,లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అధారిత అక్ర మ రవాణా, చట్టాలు,సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ లు 1098, 100, 181, 1930, 181 ల గురించి వివ రించారు.బాలబాలికల పై జరుగుతున్న లైగిక నేరాలు,పిల్లలతో ఎలా ఉండాలి, ఎ లా రక్షి ంచాలి అనే అంశాలను కూడా శిక్షణలో వివరించడం జరిగింది.శిక్షణ పొందిన వివోఏలు గ్రామాలకు వెళ్లి ఆయా అంశాలపై మహిళలకు ముఖ్యంగా యు వతులకు అవగాహన కల్పించాలని కోరా రు.విద్యార్థులకు కూడా అవగాహన కల్పిం చాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజ్వల సిబ్బంది భూపాల్,సీసీ లు చైత న్య,పుష్పకుమారి,కే.సరోజిని,ఎం.సుభద్ర, వై.నాగమణి, శోభ, వై.ఒప్పులమ్మ,మండల సమైక్య సిబ్బంది,సిహెచ్ కౌసల్య,వంశీ వివోఏ లు పాల్గొన్నారు.





## ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చ

*దమ్మపేట, జూలై 3, ప్రభాతవార్త*

మండలంలోని లచ్చాపురం గ్రామంలో మహాలక్ష్మి ్మ అమ్మవారు, గణపతి స్వామి,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాభిశిల(బొడ్రాయి), పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం, శుక్రవారం ఘనంగా జరిగింది ఈ ప్రతిష్టా వేడుకలో కమిటీ వారి ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయు రారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో



వర్ధిల్లాలని, గ్రామం సర్వతోముఖాభివృద్ధి చెందాలని దైవాన్ని ప్రార్థించారు.

**వచ్చేది ఏ ఎన్నికైన ఎగిరేది గులాబీ జెండానే మెచ్చా**

అనంతరం గ్రామంలోని యాట్ల వెంకమ్మ నివాసంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి స్థానిక రాజకీయాల గురించి మెచ్చ చర్చించారు .వచ్చేది ఏ ఎన్నికైన ఎగిరేది గులాబీ జెండానేనని ప్రతిఒకరు సమిష్టిగా పని చెయ్యాలని. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో నిజమైన ఓట్లు తొలగించకుండా చూసుకోవాలని అన్నారు. ఈరోజు కష్టకాలంలో పార్టీ కోసం నిలబడ్డ ప్రతి ఒకరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని.భవిష్యత్తులో మంచి అవకాశాలు కూడా పార్టీ కల్పిస్తుందని తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో అంకత ఉమా మహేశ్వరరావు, సర్పంచ్లు కునుసోత్ ధన లక్ష్మీ ్మ(చిట్టిబాబు), యట్ల రామదాసు, మాజీ సర్పంచ్ పాశం సుగుణ(ప్రసాద్), బత్తుల నాగబాబు, రావూరి వీరయ్య, వార్డ్ మెంబర్లు సవలం నరసింహ రావు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు అడ్డగా మారిన తల్లాడ

**అంజనాపురం ఆలయంలో అరకిలో వెండి పత్రాలు చోరీ**

**దేవుడి కన్ను కూడా మాయం**

*తల్లాడ జులై 3 ప్రభాతవార్త*

దొంగతనాలకు తల్లాడ మండలం దొంగలకు అడ్డాగా మారింది ప్రతి పది పదిహేను రోజులకు ఓసారి తల్లాడ మండలంలో ఏదో ఒక గ్రామంలో దొంగతనాలు జరుగుతున్న పోలీసులు ఏమి చేయలేని నిస్సాయస్థితిలో ఉన్నారంటే అది పోలీసుల వైఫల్య మో లేక పర్యవేక్షణ కొరవడి దొంగలు మండలాన్ని ఎంచుకుంటున్నారు తెలియదు కానీ మూడు రోజులు క్రితం రాష్ట్ర రహదారి పక్కనే ఉన్న అంజనాపురంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో దొంగలు పురాతన కాలం నాటి 108 వెండి తమలపాకులు దేవుడి విగ్రహం పై ఉన్న వెండి కన్నులు కూడా దొంగలు చోరీకి పాల్పడ్డారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది ఇటీవల కాలంలో పోలీసులు వ్యవహార శైలిపై కూడా తీవ్ర విమర్శలు వస్తున్నాయి మండలంలో ఒక మాటలో చెప్పాలంటే శాంతిభద్రతల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని చెప్పవచ్చు రెండు నెలల క్రితం తల్లాడకు చెందిన జమాల్ గృహంలో దొంగలు నగలతో పాటు నగదు కూడా చోరీకి పాల్పడగా 15 రోజులు తిరగకముందే మరో ఇంట్లో దొంగలు పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్నారంటే తల్లాడ పోలీసుల పనితీరుకు అద్దం పట్టే విధంగా ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయంటే పోలీసుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది ఈ మేరకు అంజనాపురంలో ఆలయంలో జరిగిన దొంగతనాలపై ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు








## గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

*దమ్మపేట రూరల్ జూలై 3 ప్రభాతవార్త :*

గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దమ్మపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో సమీకృత



గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) భద్రాచలం ఆధ్వర్యంలో అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన ఉన్న గిరిజన భవన్ లో ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసు గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సెల్ఫ్ ఎంప్లాయ్ టైలర్, బ్యూటీ తెరపిస్ట్, కన్సైన్మెంట్ బుకింగ్ అసిస్టెంట్, బ్రైడల్ ఫ్యాషన్, పోర్ట్ఫోలియో మేకప్, ఆర్టిస్ట్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ వీటితోపాటు అదనంగా ఎమ్మెస్ ఆఫీస్, కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, మాక్ ఇంటర్వ్యూల పై కూడా శిక్షణ అందించనున్నారు. శిక్షణకాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ అందించి శిక్షణ పూర్తి చేసిన వారికి గుర్తింపు సర్టిఫికెట్ తో పాటు ప్రాముఖ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నట్లు కాకా రమేష్ తెలిపారు. గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఉంటుందని ప్రతి ఒక్క గిరిజన యువతి ,యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 95533 23 641 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్**

*దమ్మపేట రూరల్ జూలై 3 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి ఆర్ రమేష్ కుమార్ తాహసిల్దార్ రామ్ నరేష్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మధ్యాహ్న భోజనం,అల్పాహార పథకం తో పాటు ప్రతి పథకంలోనూ ఉపాధ్యాయులు పాత్ర కీలకమన్నారు. అటువంటి ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే పి ఆర్ సి ని ప్రకటించకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, బకాయిలు చెల్లించకుండా ఉపాధ్యాయులకు భోజనం అందిస్తామని చెప్పడం ఉపాధ్యాయులపై ప్రజలలో చులకన భావన ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన 2026 సెన్సెస్ విధులను వేసవి సెలవుల్లో విజయవంతంగా నిర్వహించామన్నారు. వారికి చెల్లించవలసిన రెమినేషన్ వెంటనే చెల్లించి, విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇవ్వగలరని తాహసిల్దార్ కు వినతిపత్రం అందించామన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆర్.ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి టి. మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



## ఏన్కూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శన.

**తెలంగాణ విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మదన్ మోహన్.**

ఏన్కూరు,జూలై 03, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఏనుకూరులోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొత్తగా మంజూరైన తెలంగాణ పబ్లిక్ పాఠ శాలను తెలంగాణ విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మదన్ మోహన్ సందర్శించారు.పాఠశాల లో పరిసర ప్రాంతాన్ని..పాఠశాలకు కావలసిన కొత్త వసతులను ఆయన పరిశీలించారు.జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత



పాఠశాలలో ఇప్పుడు ఎంత మంది విద్యార్థులు చదువు కుంటున్నారు.? కిలోమీటర్ లోపు ఎన్ని పాఠశాలలు ఉ న్నాయి.? ఎన్ని జూనియర్ కళాశాలలు ఎన్ని ఉన్నాయని ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజా పరిషత్ పా ఠశాలలో మొత్తం ఎన్ని తరగతి గదులు ఉన్నాయి.? పాఠశా లలో ఉపయోగంలో ఎన్ని ఉన్నాయని..ఎన్ని శిథిలావ స్థలో ఉన్నాయని..? ఆయన అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో కొత్తగా ఎన్ని తరగతి గదులు అవసరం ఉంటుం దని ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదికను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నివేదిక ఆధారంగా దశల వారీగా పాఠశాలలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ బుగ్గయ్య,మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యా యుడు మీట కోటి సింహాచలం,పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే

కారేపల్లి జూలై 3 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామ ఉప సర్పంచ్ ఆవుల సత్యం కుమార్తె వివాహ వేడుకల్లో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని నూతన వధూవరులైన శిరీష సురేందర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు పెదపోయిన ఉమా శంకర్ అడ్డగోడ ఐలయ్య మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ సింగరేణి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్ రేగుల గూడెం గ్రామ సర్పంచ్ మూతి వీరస్వామి గేటు కారేపల్లి గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య రావోజీ తండా సర్పంచ్ బాలు నాయక్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో బాలికలకు ఆరోగ్య పరీక్షలు

**ఆరోగ్య అంశాలపై అవగాహన కలిగి ఉండాలి డాక్టర్ శ్రీదేవి**

కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి, వైద్య సిబ్బంది బాలికలకు ఆరోగ్య పరీక్షలు



నిర్వహించారు.అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఆరోగ్య పరమైన అంశాలపై పలు సూచనలు చేశారు.పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షి తమైన మంచినీరు త్రాగుట, దోమలు కుట్టకుండా జాగ్రత్త పడడం తదితర అంశాల పై బాలికలకు అవగాహన కలిగించి చైతన్య పరిచారు.వంటశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈ ఓ కే.వెంక టేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాస్, ఏఎన్ఎంలు ముంతాజ్,సునీత,ఎస్ ఓ స్వాతి, ఏఎన్ఎం నాగేంద్ర,సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదున్నర కోట్ల రూపాయలతో బి టి రహదారులు మంజూరు

**బీటీ రహదారుల మంజూరి పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు**

**మండల సర్పంచుల సంఘం**

కారేపల్లి జూలై 3 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో ఐదున్నర కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న బీటీ రహదారులకు నిధులు మంజూరు అయ్యాయని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ అన్నారు.



కారేపల్లి లో శుక్రవారం రంజిత్ కుమార్ మాట్లాడుతూసింగరేణి మండలం లో మొత్తం మూడు గ్రామాలకు బీటీ రోడ్డు కాగా. అందులో భాగంగా సీతారాంపురం పంచాయతీ బస్వపురం నుండి కారేపల్లి బీటీ రోడ్డుకు మూడున్నర కోట్ల రూపాయలు ,రేకులు గూడెం బీటీ రోడ్డుకి కోటి 20 లక్షల రూపాయలు బల్లునగర్ తండా నుండి వెంకటా నగర్ తండకు 80 లక్షల రూపాయలు ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు. కారేపల్లి పర్యటనకు విచ్చేసిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయకులు శుక్రవారం కలిసి సర్పంచులు భూక్య రంజిత్ కుమార్ మోతి వీరస్వామి ఎల్లయ్య లతో పాటు పలువురు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు

## ఎస్ఐఆర్ ప్రక్రియను తనిఖీ చేసిన తాసిల్దార్ శ్రీనివాసరావు

కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల, మద్దులపల్లి, లాల్యా తండా తదితర గ్రామాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ (ఓటరు జాబితా సవరణ) ప్రక్రియను తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఓటరు జాబితా సవరణ పనులను పరిశీ లించి, బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వ హించి ఆన్లైన్ చేయాలని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని కోరారు.అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేయాలని కోరారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(సర్ ) ప్రక్రియలో భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ విజయభాస్కర్, బి ఎల్ వో ల సూపర్వైజర్ రమేష్, బి ఎల్ వో లు, ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి, ఓటర్లు పాల్గొన్నారు.






## వైభవంగా శ్రీ షిరిడి సాయిబాబా 27వ వార్షికోత్సవం.

ఏన్కూరు, జూలై 03, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని శ్రీ నాగ శివ సాయి త్రిమాత జ్ఞాన క్షేత్రం మందిరి కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయి బాబా శ్రీ (సచ్చిదానంద సమర్థ సద్గురుమలు..దత్తాత్రేయ అవతారులు)మందిరములో సాయిబాబా విగ్రహ ప్రతిష్ట 27వ వార్షికోత్సవం పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్ర భాత సేవతో ప్రారంభమై విఘ్నేశ్వర పూజ..స్వస్తి పుణ్యాహవా చనం..అవహిత మండప ఆరాధన ..మూల మంత్ర హోమం. .పూర్ణాహుతి..కాగడ హారతి.. .సాయిబాబాకు 25లీటర్ల పాలతో అభిషేకాలు..పెరుగు. .నెయ్యి..తేనె..చక్కె ర..వివిధ రకాల పండ్ల రసాలతో పంచామృత అభిషేకాలు..తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. సాయి



బాబా కు ప్రత్యేకంగా విశేష అలంకరణ..గజమాలలతో పూజా కార్యక్రమాలు..సంధ్య హారతి..శేజ హారతి తదితర పూజ లు నిర్వహించారు.మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.భక్తులు బాబాను దర్శించుకొని ప్ర త్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం భక్తులకు వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు.సా యంత్రం కాగడ హారతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడూరి కిరణ్ కుమార్,మేడూరి కిషోర్ కుమార్,మే దూరి రంగాచార్యులు,ఆలయ వ్యవస్థాపకులు ఆవుల నరసయ్య,ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొ న్నారు.

## సర్ పై అవగాహన కల్పించిన ఎమ్మెల్యేఓటరు నమోదు

**ప్రక్రియలో జాగ్రత్తలు వహించాలి**

కారేపల్లి జూలై 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి లో శుక్రవారం వైరా శాసనసభ్యులు మాలో రామదాసు నాయక్ ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా సర్ పై అవగాహన కల్పించారు. ఓటర్లు తమ ఓటు నమోదు ప్రక్రియను పూరించే క్రమంలో జాగ్రత్తలు వహించాలని కోరారు,18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ సర్ పత్రాల్లో ఫొటోతో సహా వివరాలు నమోదు చేసి బూత్ స్థాయి అధికారులకు



అందజేయాలని సూచించారు. ఆ పత్రాలను సమర్పించిన వారికే ఓటు హక్కు ఉంటుందన్నారు. ఓటర్లందరూ కచ్చితంగా వివరాలను నమోదు చేయాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్ నమోదు ప్రక్రియలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఓటు నమోదు సజావుగా జరిగేలా అవగాహన కల్పించాలన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే బి ఎల్ వో ను సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల అడ్డగోడ ఐలయ్య పెదబోయిన ఉమా శంకర్ విష్ణువర్ధన్ రెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ రేగుల గూడెం సర్పంచ్ మోతి వీరస్వామి పూసం ఎల్లయ్య కడియాల సుధాకర్ బావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మాకొద్దు మధ్యాహ్నం భోజనం..

### ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ధోరణిని మానుకోండి

### పి.ఆర్.టి.యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి.రత్నకుమార్ వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను వెంటనే విరమించుకోవాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ధోరణిని మానుకుని, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని పి.ఆర్.టి.యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి.రత్నకుమార్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయు సమస్యలు, పి.ఆర్.టి.యు సభ్యత్వ నమోదు విషయమై ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బోదులబండ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు టి.రత్నకుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో ఎన్నో సమస్యలు అపరిస్కృతంగా ఉన్నాయని, ఆసమస్యలు పరిష్కరించకుండా సమాజంలో గౌరవనీయ స్థానంలో ఉన్న ఉపాధ్యాయులను చిన్న చూపు చూపే విధంగా ఉపాధ్యాయులకు బడిలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తాము ఖండిస్తున్నామని ఆయన చెప్పారు. మా భోజనం మేమే తెచ్చుకుంటాం. కానీ మాకు దీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న ఆర్థిక సమస్యలు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ ప్రకటించి ఆర్థిక స్వంతన చేకూర్చాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు దాచుకున్న మా జీపీఎఫ్ సొమ్ము, టిఎస్ జిఎల్ఐ టిఎస్ సొమ్ము , రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ను ప్రభుత్వం సకాలంలో అందించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయ బదిలీలను వెంటనే చేపట్టాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో ఉపాధ్యాయుల వైద్యంకు అవసరమైన వరకు ట్రస్టు ఖర్చు భరించాలని, వెంటనే ఆరోగ్య కార్డ్స్ విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పి.ఆర్.టి.యు శాఖ అధ్యక్షులు బోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టి.సురేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేపాల శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి మీరా ప్రసాద్, సంఘం ఉపాధ్యాయులు రామారావు, బొమ్మా శ్రీనివాసరావు, క్రాంతి కుమార్, ఝాన్సి రాణి, రెహానా తదితరులు పాల్గొన్నారు.



# సర్ కార్యక్రమము సమర్థవంతంగా నిర్వహించండి

*నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

"సర్ఖి కార్యక్రమము బిఎల్ఏలు సమర్థవంతంగా నిర్వహించాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖిసర్ఖి పై కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు మాట్లాడుతూప్రతి బిఎల్ఏ ఆయా గ్రామం లోని ఓటర్ లిస్టును దగ్గర పెట్టుకుని వారి బూత్ లోని ఓట్లు ఉన్నాయో తొలగించబడ్డాయి జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. బీజేపీ పార్టీ ఓట్ల గణనను వారికి అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. బిఎల్ఏ లు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన చెప్పారు. బిఎల్ఏలు అందరూ బూత్ ల పరిధిలో తిరుగుతూ బిఎల్ఓ లు ఓటర్లకు ఇచ్చిన ఫారాలను పూర్తి చేసి వాటికి కావాల్సిన డాక్యుమెంట్లను జతచేసి ఓట్లు కోల్పోకుండా చూడాలన్నారు. ఇప్పటికే ఓట్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. కాబట్టి ప్రతి ఒక్క బిఎల్ఏ బూత్ ల పరిధిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ఓట్ల గణన చూసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, బచ్చలకూరి నాగరాజు, నల్లాని మల్లిఖార్జునరావు, జెర్రిపోతుల అంజని, జెర్రిపోతుల సత్యనారాయణ, నంబూరి రామారావు, కడియాల నరేష్,

వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీవైద్యనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిజెపి శ్రేణులు

*నేలకొండపల్లి జూలై 3 ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారపురాజు రామచందరరావు పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నేలకొండపల్లి లోని శ్రీవైద్యనాథ స్వామి దేవాలయం నందు స్థానిక మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందరరావు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరింతగా ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన చెప్పారు. శ్రీ వైద్యనాథ స్వామి దేవాలయం నందు అర్చకులు పురాణం దివాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, నాయకులు సయ్యద్ మోహినూద్దీన్, పుట్టా సత్యనారాయణ, కట్టా అప్పారావు, కొండా హర్షవర్ధన్, దేశబోయిన వేణుబాబు, ఎలిగేటి గిరి, కందరబోయిన గోపి పాల్గొన్నారు.






# ఉపాధ్యాయ..విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

### టీ.ఎస్ యూ.టీ.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు.

*ఏన్కూరు, జూలై 03, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు..విద్యారంగం ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే ప రిష్కరించాలని టీ.ఎస్.యూ.టీ.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.గత రెండు రోజు లు పాటు మండలంలోని అన్ని పాఠశాలను కలి తిరిగి ఉపాధ్యాయ సమస్యలను సేకరించి టీ.ఎస్.యూ.టీ.ఎఫ్. సభ్యత్వ క్యాంపియన్ విజయవంతం చేశారు. మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలోని ఆశ్రమ పాఠశా ల,తిమ్మారావుపేట గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల..రాయమాదారం గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠ శాల..ఎర్రబోడు తండా గ్రామంలోని పిఎస్ పాఠశాల..కేసు పల్లి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాల..బురద రాఘ వాపురం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల..ఏన్కూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠ శాలలో టీ.ఎస్.యూ.టీ.ఎఫ్.సభ్యత్వ క్యాంపెయిన్ ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యా యుల సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఉద్యోగులు.. ఉపాధ్యాయులు..పెన్షనర్లు..పిఆర్ సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నా రని..2023 జులై నుండి అమలు కావా ల్సిన నూతన పీఆర్ సీ 36 నెలల కాలం పూర్తి అయినందున ప్రభుత్వం వెం టనే నివేదికను తెప్పించుకుని సం ఘాలతో చర్చించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.హెల్త్ కార్డుల విధివిధానాలు రూపొందించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నీ క్లియ ర్ చేయాలని ఆయన డిమాండ్ చే శారు.సీపీఎస్ ఉపాధ్యాయుల డిఏ బకాయిలు విడుదల చేయాలని..బకాయి ఉన్న ఐదు వాయిదాల డిఏ లను ప్ర కటించాలని..హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని..ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొం దించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని ఆయన కోరారు.సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధ రించాలని..2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని..కేజీబీవీ సమ గ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని..సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని ఆయన కోరారు.విద్యా హ క్కు చట్టాన్ని సవరించి..ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని..బోధించే సబ్జెక్టులలో టెట్ పరీక్షలు నిర్వహించాలని.. సర్వీస్ వెయిటేజ్ ఇవ్వాలని ఆయన కోరారు.పాఠశాలలకు యూనిఫామ్స్..టెక్స్ట్ బుక్స్..వర్క్ బుక్కులు..నోటు పు స్తకాలు వెంటనే సరిపడా సరఫరా చేయాలని..అల్పాహారాన్ని అందించాలని ఆయన కో రారు.ఈ క్యాంపెయిన్ లో జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు,మండల అధ్యక్ష..ప్రధాన కార్యదర్శులు రామ్ చంద్, పుల్లయ్య,మహమ్మద్అ లీ,రాఘవరావు,శ్రీనివాసరావు,అనురాధ,దివ్య,తదితరులు పాల్గొన్నారు.




# బడిబాట ఎన్రోల్మెంట్ టార్గెట్ ను పూర్తి చేయండి

### విద్యాశాఖ జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

బడిబాట ఎన్రోల్మెంట్ టార్గెట్ ను ప్రభుత్వ పాఠశా ప్రధానోపాధ్యాయులు పూర్తి చేయాలని విద్యాశాఖ జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగావిచ్చేసిన విద్యాశాఖ జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిర్వహించిన విద్యాశాఖ రివ్యూ గురించి, అదే విధంగా బడిబాట ఎన్రోల్మెంట్ టార్గెట్ సాధన, పాఠశాలల పరిశుభ్రత, పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థుల చేరిక, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు తదితర అంశాల పై ఆయన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. రమేష్, చెరువుమాదారం ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు కీలకం

**ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలి**

**భగవాన్ నాయక్ తండా పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న కామన్ సోక్ ఫీట్స్ ను పరిశీలన**

**పంట పొలాలలో రైతులు నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలి**

**ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ**



ఏన్కూరు, జూలై 03, ప్రభాతవార్త :భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు అత్యంత అవసరమని..ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ పే ర్కొన్నారు.మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండాలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న కామన్ సోక్ ఫీట్స్ ను ఆమె పరిశీలించారు.గ్రామాలలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలు పనులను సందర్శించి వాటి పురోగతి..నాణ్యతపై సంబంధిత అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు.ఇండ్లలో ఇప్పటి వరకు ఎన్ని ఇంకుడు గుంతలు పూర్తి అయినాయి అని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి.శ్రీజ మాట్లాడుతూ..ప్ర తి గ్రామంలో కామన్ సోక్ ఫీట్స్..హౌస్ సోక్ ఫీట్స్ ఏర్పాటు చేసుకోవాలని.. వృధాగా పోయే నీటిని ఒడిసిపట్టి భూ మిలో ఇంకేలా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను నిర్మించాలని..తద్వారా ప్రతి భవనంపై పడినటువంటి వర్షపు నీటి చుక్కను..ఒడిసిపట్టి భూగర్భ జలాల అభివృద్ధికి తోడ్పడాలని.. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె అన్నారు.భూగర్భ జలాల పరిరక్షణకు..ఇంకుడు గుంతలు అత్యంత అవసరం అని ఆమె పేర్కొన్నారు.వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయము.. విద్యా సంస్థ.. నివాస సముదాయం వద్ద ఇంకుడు గుంతల ను ఏర్పాటు చేయడం ద్వారా నీటి సంరక్షణకు..ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఆమె పిలుపు నిచ్చారు.భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేప ట్టిందని ఆమె అన్నారు.ప్రజలను చైతన్యవంతం చేసి.. ఉద్యమంలా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా భవిష్యత్తరాలకు తాగు నీటి ఇబ్బంది లేకుండా చేయవచ్చని భావించిందని ఆమె అన్నారు. అదే విధంగా వ్యవసాయ పొలాలలో రైతులు వ్యక్తిగత నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె అన్నారు.తద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టవచ్చు అని ఆమె అన్నారు. వ్యవసాయ పొలాలలో వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలు పెం చు కోవడానికి , పంటలకు రక్షణ నీరు అందించడానికి నీటి కుంటలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణానికి రాయితీలు ఉంటాయని ఆమె సూచించారు. అ ర్హులైన రైతులకు ప్రాధాన్యతనిస్తూ పంట కుంటల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆమె ఆదేశం చారు.నీటి పొదుపుతోపాటు భూగర్భ జలాలు పెరుగుతా యని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డిపిడి శ్రీరామ్, గ్రామ పంచాయతీ సర్పంచ్ దారా వత్తు మణి,వైరా వ్యవసాయ సంచాలకులు ఏడిఏ కరుణశ్రీ,ఎంపీఓ జీవీ ఎస్ నారాయణ, ఉపాధి హామీ పథకం ఏపీవో సూరయ్య,మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు,పంచా యతీ కార్యదర్శి మోనిక,ఈసీ రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.




## ఈవీఎంల భద్రతపై కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

**కొత్తగూడెం ఈవీఎం గోడౌన్ తనిఖీ..**

**భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశం**

కొత్తగూడెం, జూలై 3 ప్రభాతవార్త: జిల్లాలోని ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి నెలా ఈవీఎం గోడౌన్ల భద్రతను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థను పరిశీలించారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

## అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధించాలి

**డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్**

కొత్తగూడెం, జూలై 3 ప్రభాతవార్త



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆరోగ్య పర్యవేక్షకులకు సూచించారు. పాల్వంచలో నిర్వహించిన జిల్లా ఆరోగ్య పర్యవేక్షకుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, విరేచనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యాంటీ లార్వల్ కార్యక్రమాలు, జ్వరాల సర్వేలు, ఇంటింటి సందర్శనలు, పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణీల నమోదు, పూర్తి వ్యాక్సినేషన్, హెచ్‌పీవీ టీకా కార్యక్రమం, క్షయవ్యాధి, కుష్ఠు నిర్మూలన, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, సికిల్ సెల్ అనీమియా నియంత్రణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ సర్వైలెన్స్‌పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అనుమానిత పోలియో, ఇతర వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధుల కేసులను వెంటనే జిల్లా వైద్యశాఖకు నివేదించాలని కోరారు. డెంగ్యూ నిర్ధారణలో ర్యాపిడ్ టెస్ట్ లేదా ప్లేట్‌లెట్స్ తగ్గడాన్ని మాత్రమే ఆధారంగా తీసుకోకుండా నిర్ధారణ పరీక్షల అనంతరం మాత్రమే కేసుగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు డీఎంహెచ్‌వో డా. సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శ్రీధర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు, వైద్యులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య బోధకులు, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఆపేదెవడురా !?

**మొదటి పేజీ తరువాయి..**

ఇలా ఎక్కడ వీలైతే అక్కడ దాదాపు 100కి పైగా ట్రాక్టర్లు, పదుల సంఖ్యలో జెసిబిలు కూడి., లక్షల టన్నుల ఇసుకని, మట్టిని తోడేసుకుంటున్నాయి. ఇది పెద్దమాఫియా. ఏ ట్రాక్టర్‌ని ఆపినా.,ఏ జెసిబి ని నిలువరించినా.,అందరూ చెప్పేది "ఆ కాంగ్రెస్ లీడర్ పేరే". మేం వారి తాలూకా.,మమ్మల్ని ఆపేదెవడురా అంటూ దౌర్జన్యాలకు దిగుతున్న దాష్టీకాలు ఇక్కడ నిత్యకృత్యం. రూ.కోట్ల విలువైన మైనర్ మినరల్స్ నిలువుదోపిడీకి గురవుతున్నా పట్టించుకునే దిక్కులేదు. అధికార కాంగ్రెస్ అండ ఉందని చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. ఊట్లపల్లి రోడ్‌లో కొత్తగా నిర్మితమవుతున్న ఓ ఫంక్షన్ హాల్‌కి వందల కొద్దీ ట్రాక్టర్లు పగలూ రాత్రీ మట్టిని సరఫరా చేస్తున్నాయి. ఇదొకటే కాదు. అనేక కమర్షియల్ అవసరాలకూ భారీ ఎత్తున అక్రమ రవాణా సాగుతున్నది. మట్టి, ఇసుక, మొసుకొచ్చే వాహనాలతో పట్టణమంతా మార్మోగిపోతున్నది. ఇదేమని అడిగితే సమాధానం చెప్పే నాథుడు లేడు. పైగా దశాబ్దాల కాలంగా స్థానిక రెవెన్యూ వారు పాడిందేపాటరా పాచిపళ్ళదాసరీ.,అన్నట్లుగా ఓ చిలక పలుకు పలుకుతుంటారు. "ట్రాక్టర్ల వాళ్ళు చలానాలు కట్టారు". ఇది పనికిరాని పనికిమాలిన అరిగిపోయిన రికార్డు. నిజానికి చాలామందికి తెలియనిదేమంటే రెవెన్యూవారు చెప్తారంటే అది నిజమేనేమో అనే భ్రమల్లో ఉంటారు. అది పూర్తిగా తప్పు. మట్టి లేదా ఇసుక తవ్వకాలకు పాటించాల్సిన నిబంధనలను కనుక పరిశీలిస్తే.,ఈ పదుల కొద్దీ జెసిబిలు వందలాది ట్రాక్టర్లు సీజ్‌చేయబడి తుప్పుపడతాయి.

**రెవెన్యూవారూ..రూల్ తెలియకుంటే తెలుసుకోండి**

చలానాలు కట్టి మట్టిని లేదా ఇసుకని తోడుకునే విధానం వేరుసార్. ఏదో కొద్దిపాటి



డొమెస్టిక్ నీడ్ కోసం మాత్రమే అలా చేసి కొద్దిపాటి మైనర్ మినరల్స్‌ని వ్యక్తులు పొందడానికి అవకాశం ఉన్నది. కానీ అశ్వారావుపేట పట్టణంలో ఆ లీడర్ పేరుచెప్పి సాగుతున్న దోపిడీకి చాలానాలు కట్టేసి పర్యావరణాన్ని మట్టుపెట్టె వీల్లేదు. ఇంత పెద్దమొత్తంలో మట్టిని ఇసుకని తవ్వేయాలంటే చాలా కఠిన నిబంధనలున్నాయి. ముందుగా ఏదేని వ్యక్తులు లేదా వ్యవస్థలు భారీగా మినరల్స్ పొందాల్సి ఉంటే.,"అప్రూవ్ మైనింగ్ ప్లాన్" సమర్పించి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ పొందాలి. అంటే తాము తవ్వకాలను ఏ ప్రదేశంలో చేపట్టబోతున్నారో, ఎంత పరిమాణంలో తవ్వబోతున్నారో ఆ ప్లాన్‌లో స్పష్టంగా చెప్పాలి. దీనిపై ఇసి తనిఖీచేసి అంతా చట్టబద్ధంగానే ఉందనుకున్నప్పుడు అందుకు షరతులు విధిస్తూ అనుమతులిస్తుంది. ఎక్కడ తవ్వినా ఉపరితలం నుంచి కేవలం 2 మీటర్ల లోతుమాత్రమే తీయాలనేది ప్రధాన షరతు. అంతకుమించి నిబంధన అతిక్రమించకూడదు. భారీ యంత్రాలను అంటే జెసిబిల వంటి వినియోగంమీద పరిమితులుంటాయి. ముందుగానే సమర్పించబడిన అప్రూవ్ మైనింగ్ ప్లాన్‌కి విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయా లేక సక్రమంగా ఉన్నదా అనే దాన్ని తనిఖీ చేయడానికి గానూ.,ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ వారు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. ఎవరైనా అక్రమానికి పాల్పడితే వారికి హెక్టార్‌కి రూ.5లక్షలకు పైగా పెనాల్టీ విధిస్తారు. ఇలాంటి అనుమతులు తవ్వకాలపై ఎన్‌జిటి, లేదా సుప్రీంకోర్టులు అనేక మార్గదర్శకాలు విధించి ఉంచాయి కూడా. రెవెన్యూ వారూ ఇప్పుడు చెప్పండి. ఇంత పగడ్బందీ రూల్స్ ఉంటే.,కేవలం చలానాలు కట్టేస్తే పర్యావరణాన్ని ధ్వంసం చేసేస్తాయిలో తవ్వకాలను చూసీచూడనట్లుగా నటిస్తారా. ఈ చలానాలకు మిషనరీలతో తవ్వకూడదు. పైగా ఎంత క్వాంటిటీకి చలానా కట్టారో.,ఎంత తవ్వుతున్నారో మీవద్ద లెక్కలున్నాయా. ఉంటే చూపగలరా. మరి కనీస పర్యవేక్షణ చేయనప్పుడు విధులపట్ల నిర్లక్ష్యమేగా. ఎవరైనా మీమీద ఎన్‌జిటిలో కేసువేస్తే "సీతమ్మసాగర్" లో సంబంధిత ఇంజనీర్లు ప్రస్తుతం పడుతున్న పాట్లు మీకూ తప్పవు.

# అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం నిర్వహణ

**పాల్వంచ టౌన్, జూలై 3, ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలోని కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్లాస్టిక్ సంచుల వినియోగం వల్ల పర్యావరణం, సముద్ర జీవులు, జంతుజాలం, మానవ ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలను ఉపాధ్యాయులు వివరించారు. ప్రతి సంవత్సరం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఈ దినోత్సవం లక్ష్యం ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పునర్వినియోగపరచదగిన పర్యావరణహిత సంచుల వినియోగాన్ని ప్రోత్సహించడమేనని తెలిపారు. 2009 జూలై 3న తొలి అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత




దినోత్సవాన్ని నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్లాస్టిక్‌కు బదులుగా వస్త్ర సంచులు, ఇతర పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మె సెలవుల అదనపు చెల్లింపుపై ప్రధాన ఇంజనీర్ల హామీ

**పాల్వంచ టౌన్, జూలై 3, ప్రభాతవార్త:**

తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టీజీజెన్కో) కేటీపీఎస్ 7వ దశ ప్రధాన ఇంజనీరు కార్మికులు కలిసి సమ్మె కాలపు సెలవుల అదనపు చెల్లింపు విషయమై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు, ఆ సెలవుల మొత్తాన్ని జీతంతో కలపకుండా ప్రత్యేకంగా, వీలైనంత ముందుగా అదనపు చెల్లింపుగా అందేలా చూడాలని కోరారు. దీనికి 7వ దశ ప్రధాన ఇంజనీరు గారు స్పందిస్తూ, "ఈ నెలలో తప్పకుండా చెల్లింపు పూర్తవుతుంది. అవకాశముంటే మరింత ముందుగానే పడే విధంగా చూస్తాము" అని హామీ ఇచ్చారు. అదేవిధంగా, 5వ, 6వ దశల ప్రధాన ఇంజనీర్లను కూడా కార్మిక ప్రతినిధులు కలవడం జరిగింది. వారు సైతం, సమ్మె కాలపు సెలవులను సర్వీసు రిజిస్టరు (ఎస్ఆర్)లో నమోదు చేయడం వల్ల కొద్ది ఆలస్యం జరిగినా, ఈ నెలలో మాత్రం ఆ మొత్తాలు తప్పనిసరిగా జమ అవుతాయని



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చర్యా కమిటీ (జేఏసీ) నాయకులు, నైపుణ్య కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అధిక సంఖ్యలో కార్మికులు రావడంతో ప్రధాన ఇంజనీర్ల కార్యాలయ గది (ఛాంబర్)లోకి వారిని అనుమతించలేదు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క కార్మికునికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టీజీపీఈ జేఏసీ నిరసన..

## - 11వ రోజుకు చేరిన ఆందోళనలు

**పాల్వంచ టౌన్, జూలై 3 ప్రభాతవార్త:**

తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీపేజాక్ ) ఆధ్వర్యంలో బీటీపీఎస్‌లోని కేటీపీఎస్ కాంట్రాక్ట్ హ్యాండ్లింగ్ ప్లాంట్, యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లను ప్రైవేటీకరిస్తూ టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ చేపట్టిన ఆందోళనలు శుక్రవారం 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానిక కేటీపీపీ అంబేద్కర్ సెంటర్‌లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, గత 11 రోజులుగా ప్రైవేటీకరణ టెండర్లను రద్దు చేయాలని నిరసనలు చేపడుతున్నప్పటికీ యాజమాన్యం, ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. బీటీపీఎస్ ఉద్యోగులకు సంఘీభావంగా రాష్ట్రంలోని జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల జేఏసీ నాయకులు కూడా మద్దతు ప్రకటించినా యాజమాన్యం




స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే స్పందించి ప్రైవేటీకరణ టెండర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 7వ తేదీన బీటీపీఎస్‌లోనే తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ యాకూబ్ అహ్మద్, ఉమామహేశ్వరరావు, బ్రహ్మాజీ, రఘువీర్, మహేష్, తిరుపతి, జ్యోతి శ్రీనివాసరావు, పుల్లారావు, దనయ్య, సయ్యద్, వెంకటేశ్వర్లు, సంపత్, కళాధర్, పాతవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో మరో ముందడుగు

**కల్లూరు, జూలై 3, ప్రభాతవార్త:**



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక కృషితో కల్లూరు నూతన మున్సిపాలిటీ నగర అభివృద్ధి కోసం రూ. 15 కోట్ల నిధులు మంజూరైన సంగతి



తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం 11వ వార్డు నందు నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, అధికారులు మరియు ముఖ్య నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి, శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ శుభ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి, పసుమర్తి చందర్రావు, జిల్లా అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం ఓటర్ అర్జున్ రావు, మండల అధ్యక్షులు ఏ సత్యనారాయణ, కిష్టంశెట్టి ఏడుకొండలు, లక్ష్మి, ఇస్మాయిల్, కల్లూరు టౌన్ అధ్యక్షులు ఉస్మాన్, కుంచాల గురవయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు వార్డు ప్రజలు, కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పలచెలక పార్థసారథి పురం మధ్య అండర్ పాస్ రోడ్డును మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి

## - జాజిరి శ్రీనివాస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

**పెనుబల్లి, జులై 03, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఉప్పలచెలక పార్థసారది పురం గ్రామాల మధ్య ఉన్న రైల్వే అండర్ పాస్ రహదారిని డ్రైనేజ్ ఏర్పాటు చేయకుండా అసంపూర్తిగా వదిలి వేయడంతో రహదారిపై గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండటం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కమిటీ బృందం శుక్రవారం రైల్వే అండర్ పాస్ రోడ్డును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ మాట్లాడుతూ కొత్తగూడెం నుండి సత్తుపల్లి కి బొగ్గు రవాణా కోసం రైల్వే లైన్ ఏర్పాటు చేయగా ఉప్పల చిలక నుండి నీలాద్రి వెళ్లే రోడ్డు మధ్యలో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు. అండర్ పాస్ రోడ్డును కాంట్రాక్టర్ నీళ్లు పోవడానికి డ్రైనేజ్ ఏర్పాటు చేయకుండా నిర్మాణాన్ని మధ్యలోనే ఆపివేయడం వలన వర్షం వచ్చినప్పుడు నీళ్లు ఎటు వెళ్లకుండా రోడ్డు మధ్యలోనే ఆగిపోవడం వలన ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజు విద్యార్థులు, రైతులు, కార్మికులు, మరియు నీలాద్రి గుడికి వెళ్లే వారు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడం వలన ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి అండర్ పాస్ రోడ్డును మరమ్మతులు చేపట్టి, వర్షపు నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గాయం తిరుపతిరావు, చిమట విశ్వనాథం, వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.